News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :178 | ఖమ్మం | మంగళవారం, ఆగస్టు 12, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## యుద్ధం ఆపేలా సాయం చేయండి: ప్రధాని మోదీకి జెలెన్స్కీ ఫోన్



ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ, ప్రధాని మోదీతో సోమవారం(ఆగస్టు11) ఫోన్?లో మాట్లాడారు. ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధంతో పాటు ద్వైపాక్షిక సహకారానికి సంబంధించిన కీలక అంశాలను ప్రస్తావించారు.
ఇటీవల రష్యా జరిపిన దాడుల్లో జపోరిజ్జియాలోని బస్ స్టేషన్‌పై జరిగిన ఘోరమైన బాంబు దాడిలో డజన్ల కొద్దీ మంది గాయపడ్డారని జెలెన్స్కీ వివరించారు. శాంతి కోసం దౌత్యపరమైన అవకాశాలు పెరుగుతున్నప్పటికీ రష్యా తన దురాక్రమణ ,

వివరాలు 2లో..

## వారం ముందుగానే వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు క్లోజ్!



పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకుంది. షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 21 వరకు ఈ సమావేశాలు జరగాల్సి ఉండగా.. మారుతున్న రాజకీయ పరిణామాలతో ఒక వారం ముందుగానే అంటే ఆగస్టు 12 ముగించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. అధికారికంగా పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 13 నుంచి 17 వరకు సభలకు విరామం. ఆ తరువాత మళ్ళీ ఆగస్టు 21 వరకు కార్యకలాపాలు సాగాలన్న షెడ్యూల్ ఉంది. చివరి నిమిషంలో రాజకీయ పరిస్థితులు, ప్రతిపక్షాల నిరసనలు, కేంద్ర బిల్లులపై విపక్షాల హంగామా, స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు వంటి అంశాల నేపథ్యంలో వారం ముందే సమావేశాలను ముగించే దిశగా ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

వివరాలు 2లో..

## సీఎల్పీ లీడర్‌గా ఉన్నందుకు సీఎం పదవి ఆశించా..

### ముఖ్యమంత్రి పదవిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు

- సీఎల్పీగా ఉన్న తాను సీఎం పదవిని ఆశించానన్న భట్టి
- డిప్యూటీ సీఎం పదవితో సంతోషంగా ఉన్నానని వెల్లడి
- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని మాట ఇచ్చింది నిజమేనన్న భట్టి



తాను ముఖ్యమంత్రి పదవిని ఆశించిన మాట నిజమే నని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సీఎల్పీ లీడర్ గా ఉన్న తాను సీఎం పదవిని ఆశించానని చెప్పారు. కానీ, పార్టీ హైకమాండ్ తనకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చిందని... ఈ పదవితో తాను సంతోషంగానే ఉన్నానని తెలిపారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిన మాట కూడా వాస్తవమేనని భట్టి చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని... కాంగ్రెస్ దరిదాపుల్లోకి కూడా బీజేపీ, బీఆర్ఎస్ లు రాలేవని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ నేతల మధ్య సఖ్యత లేదనే వార్తలపై ఆయన స్పందిస్తూ... పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, రేణుకా చౌదరిలతో తనకు ఎలాంటి విభేదాలు లేవని

వివరాలు 2లో..



# ఓట్ల చోరీపై పోరు

- పార్లమెంటు నుంచి ఈసీ కార్యాలయం దాకా విపక్ష ఎంపీల నిరసన ర్యాలీ
- పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత
- బారికేడ్లను ఎక్కి ఎంపీల నిరసన
- రాహుల్ సహా పలువురి అరెస్టు, విడుదల
- విపక్షాల నిరసనను తప్పుబట్టిన భాజపా

దిల్లీ: బిహార్‌లో ఓట్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), ఓట్ల చోరీపై సోమవారం విపక్ష ఇండియా కూటమి చేపట్టిన నిరసన ర్యాలీ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, అఖిలేశ్ యాదవ్‌సహా విపక్ష నేతలంతా పార్లమెంటు ఆవరణ నుంచి ఎన్నికల సంఘం (ఈసీ) కార్యాలయం వరకూ ర్యాలీగా బయలుదేరగా మధ్యలోనే పోలీసులు అడ్డుకున్నారు. హైడ్రామా మధ్య వారిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లకు తరలించారు. అనంతరం విడుదల చేశారు. తెలుపు, ఎరుపు టోపీలను ధరించిన ఎంపీలు సోమవారం ఉదయం పార్లమెంటు మకర ద్వారం నుంచి ర్యాలీగా బయలుదేరారు. ఎస్ఐఆర్ ం ఓట్ల చోరీ = ప్రజాస్వామ్య హత్య, ఎస్ఐఆర్-లోకతంత్ర పర్ వార్ అనే బ్యానర్లు, ఎస్ఐఆర్, ఓటు చోరీకి వ్యతిరేకంగా ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ ఈసీ కార్యాలయంవైపు బయలుదేరారు. ర్యాలీ ప్రారంభానికి ముందు జాతీయ గీతాన్ని ఆలపించారు. ర్యాలీలో ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్,



## నిజం దేశం ముందుంది

- రాజ్యాంగాన్ని కాపాడేందుకే మా పోరు
- మా పోరాటం రాజకీయమైంది కాదు
- స్వచ్ఛమైన ఓటర్ల జాబితా కోసమే
- అరెస్టు తర్వాత రాహుల్ గాంధీ
- 18 వేల ఓట్ల జాబితా ఈసీకి అఫిడవిట్ తో ఇచ్చాను
- ఇప్పటి వరకు ఎలాంటి చర్చా లేదు: అఖిలేశ్

వివరాలు 2లో..

## పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికలకు సర్వం సిద్ధం

- పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాల్లో రేపుఎ ఉపఎన్నికలు
- ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్
- ఎంపీడీఓ కార్యాలయ్యాల్లో పోలింగ్ సామాగ్రిని పంపిణీ
- ఈ రెండు జడ్పీటీసీ స్థానాల్లో 11 మంది చొప్పున అభ్యర్థులు పోటీ
- పోలింగ్ బూత్‌లు మార్చాలన్న వైసీపీ పిటిషన్ తిరస్కరణ




ఏపీలోని పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాల్లో ఉపఎన్నికలకు మంగళవారం పోలింగ్ జరగనుంది. రెండు మండలాల్లో పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనుంది. ఎంపీడీఓ కార్యాలయ్యాల్లో పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేశారు. సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు.
పులివెందులలో పోలింగ్ బూత్‌లన్నింటినీ సున్నితమైనవిగా ప్రకటించారు. అన్ని చోట్ల వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేయస్తున్నారు. ఒంటి మిట్టలో వెబ్‌కాస్టింగ్ లేని కేంద్రాల్లో మైక్రో-ఆబ్జర్వర్స్ ను నియమించారు. ఏపీఎస్పీ బాటాలియన్స్, డ్రోన్స్, క్లస్టర్ ఆధారిత పోలీస్ పర్యవేక్షణ, మొబైల్ సర్వైలెన్స్ వాహనాలతో సహా అన్ని స్థాయిల్లో భద్రతా పటిష్ఠంగా చేశారు. ఇక, పులివెందుల జడ్పీటీసీలో 15 పోలింగ్ కేంద్రాల్లో సుమారు 10,601 ఓటర్లు, అలాగే ఒంటిమిట్ట మండలంలో 30 పోలింగ్ కేంద్రాల్లో 24,606 ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

వివరాలు 2లో..

## మా హయాంలో చేసిన అప్పులపై రేవంత్ చెబుతున్నవన్నీ అబద్ధాలే

- కేసీఆర్ ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పు చేసిందన్న సీఎం రేవంత్ రెడ్డి
- తాజాగా కేంద్ర ప్రభుత్వం గట్టి సమాధానం ఇచ్చిందన్న కేటీఆర్
- కేవలం 3.5 లక్షల కోట్లు మాత్రమే తమ హయాంలో చేసిన అప్పులంటూ వివరణ
- ఈ నిజాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వమే అంగీకరించిందని వెల్లడి

వివరాలు 2లో..



## రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించాలన్నదే ప్రభుత్వ సంకల్పం



సోమవారం ( ఆగస్టు 11 ) నాగర్ కర్నూల్ జిల్లా అచంపేట మండలంలో అంబెడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని.. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు మంత్రి వివేక్ వెంకటస్వామి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి వివేక్. రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని... అంబేద్కర్ ని రోల్ మోడల్ తీసుకొని మన హక్కుల కోసం పోరాడాలని అన్నారు .

వివరాలు 2లో..

## వీధుల్లో కుక్కలు వద్దు.. వెంటనే తరలించండి



### సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు

వీధి కుక్కల బెడదపై సుప్రీం కోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలోని నివాస ప్రాంతాల నుంచి వీధి కుక్కలన్నింటినీ వెంటనే పట్టుకుని, ప్రత్యేక షెల్టర్లకు

వివరాలు 2లో..

- ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో వీధి కుక్కల తరలింపునకు సుప్రీం ఆదేశం
- అడ్డుకునే వారిపై కఠిన చర్యలని హెచ్చరిక
- నివాస ప్రాంతాలను కుక్కలు లేకుండా చేయాలని స్పష్టీకరణ
- తరలింపును ఆపేందుకు దత్తతలకు అనుమతి లేదు
- షెల్టర్ల నుంచి కుక్కలను తిరిగి వదలొద్దని హుకుం
- పెరిగిపోతున్న కుక్కకాటు, రేబిస్ మరణాలపై ఆందోళన

# రాహుల్ అరెస్ట్

డీఎంకే నుంచి టీఆర్ బాలు, శివసేన (ఉద్ధవ్) నుంచి సంజయ్ రౌత్, తృణమూల్ నుంచి డెరెక్ ఓబ్రియాన్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ, ఆమ్ ఆద్మీ పార్టీ నేత సంజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. మరోవైపు అనుమతి లేదంటూ ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. పార్లమెంటు వీధిలోని పీటీఐ భవనం సమీపంలో రోడ్డుపై బారికేడ్లను ఏర్పాటు చేశారు. ముందుకు రావొద్దని, 30 మంది ప్రతినిధులను ఈసీ కార్యాలయంలోకి అనుమతిస్తామని మైకులో ప్రకటించారు. అయినా పట్టించుకోని విపక్ష ఎంపీలు ముందుకు సాగారు. ర్యాలీ సందర్భంగా మాట్లాడిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్.. ఎన్నికల సంఘం.. చోరీ సంఘం కాకూడదని విమర్శించారు. పోలీసులు అడ్డుకోవడంతో తృణమూల్ ఎంపీలు మహువా మొయిత్రా, సాగరికా ఘోష్, సుస్మితా దేవ్, కాంగ్రెస్ ఎంపీలు సంజనా జాతవ్, జోతిమణి.. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను ఎక్కి ఈసీకి వ్యతిరేకంగా నినదించారు. వారిలో కొందరు చీరలు ధరించి ఉండీ బారికేడ్లపైకి లంఘించడం గమనార్హం. అఖిలేశ్ యాదవ్ కూడా బారికేడ్లను ఎక్కారు. మరికొంత మంది ఎంపీలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఆందోళన చేస్తున్న ఎంపీలను పోలీసులు వ్యాన్లలో పార్లమెంటు వీధి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆ తరువాత వారిని విడుదల చేశారు. ఆందోళన సందర్భంగా సొమ్మసిల్లిన ఎంపీలు మొయిత్రా, మితాలీ బాగ్‌లకు రాహుల్ గాంధీ సపర్యలు చేశారు.

ఆందోళన మధ్యే ముగ్గురు తృణమూల్ ఎంపీలు.. డోలా సేన్, ప్రతిమ మండల్, మమత ఠాకుర్‌లు ఈసీ కార్యాలయానికి చేరుకున్నారు. వారిని ఈసీ వర్గాలు లోపలికి అనుమతించలేదు. దీంతో కొన్ని గంటలపాటు వారు అక్కడే వేచి చూశారు.

ఓట్ల చోరీ ఆందోళనలో పాల్గొన్న నేతలకు సోమవారం రాత్రి తాజ్ ప్యాలెస్ హెూటల్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విందు ఇచ్చారు.

ఇది రాజకీయ పోరాటం కాదు. రాజ్యాంగాన్ని రక్షించే యుద్ధం. ఒక వ్యక్తికి ఒక ఓటు కోసం పోరాటం. మాకు క్లీన్‌గా, స్వచ్ఛంగా ఉండే ఓటరు జాబితా కావాలి. వారు (ఈసీ) దేశం ఎదుట నిజం మాట్లాడటం లేదు. ఓట్ల చోరీకి సంబంధించిన ఆధారాలను ఈసీ వెబ్‌సైట్ నుంచే తీసుకున్నాం.

### బారికేడ్లు ఎక్కిన మహిళా ఎంపీలు

పోలీసులు అడ్డుకోవడంతో తృణమూల్ ఎంపీలు మహువా మొయిత్రా, సాగరికా ఘోష్, సుస్మితా దేవ్, కాంగ్రెస్ ఎంపీలు సంజనా జాతవ్, జోతిమణి.. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను ఎక్కి ఈసీకి వ్యతిరేకంగా నినదించారు. వారిలో కొందరు చీరలు ధరించి ఉండీ బారికేడ్లపైకి లంఘించడం గమనార్హం. అఖిలేశ్ యాదవ్ కూడా బారికేడ్లను ఎక్కారు. మరికొంత మంది ఎంపీలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఆందోళన చేస్తున్న ఎంపీలను పోలీసులు వ్యాన్లలో పార్లమెంటు వీధి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆ తరువాత వారిని విడుదల చేశారు. ఆందోళన సందర్భంగా సొమ్మసిల్లిన ఎంపీలు మొయిత్రా, మితాలీ బాగ్‌లకు రాహుల్ గాంధీ సపర్యలు చేశారు.

ఆందోళన మధ్యే ముగ్గురు తృణమూల్ ఎంపీలు.. డోలా సేన్, ప్రతిమ మండల్, మమత ఠాకుర్‌లు ఈసీ కార్యాలయానికి చేరుకున్నారు. వారిని ఈసీ వర్గాలు లోపలికి అనుమతించలేదు. దీంతో కొన్ని గంటలపాటు వారు అక్కడే వేచి చూశారు.

ఇది రాజకీయ పోరాటం కాదు. రాజ్యాంగాన్ని రక్షించే యుద్ధం. ఒక వ్యక్తికి ఒక ఓటు కోసం పోరాటం. మాకు క్లీన్‌గా, స్వచ్ఛంగా ఉండే ఓటరు జాబితా కావాలి. వారు (ఈసీ) దేశం ఎదుట నిజం మాట్లాడటం లేదు. ఓట్ల చోరీకి సంబంధించిన ఆధారాలను ఈసీ వెబ్‌సైట్ నుంచే తీసుకున్నాం.

**రాహుల్ గాంధీ**

ఓట్ల చోరీ ఒక్క బెంగళూరులోనే కాదు. దేశంలోని అనేక నియోజకవర్గాల్లో చోటుచేసుకుంది. ఈసీకి ఈ విషయం తెలుసు. భుజం భుజం కలిపి ఆందోళనలో పాల్గొన్న ఇండియా కూటమి ఎంపీలకు కృతజ్ఞతలు. ఓట్ల చోరీపై భారీ ప్రజా ఉద్యమం ప్రారంభమైంది. గడచిన 24 గంటల్లో 15 లక్షల మంది మద్దతుగా ధ్రువీకరణ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకున్నారు. 10 లక్షల మిస్డ్ కాల్స్ వచ్చాయి. ఇది ప్రస్తుతం భారత ప్రజాస్వామ్యం తీరు. మా ప్రచారం ద్వారా అణచివేతకు గురైన గొంతుకలు తమ గళాన్ని వినిపిస్తున్నాయి.'

**రాహుల్ గాంధీ**

'ప్రజల హక్కులను కాపాడటానికే ఎస్ఐఆర్, ఓట్ల చోరీపై నిరసనకు దిగాం. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాడుతున్నాం. భాజపా కుట్రలను ఇండియా కూటమి బయటపెడుతుంది.'

**ఖర్గేజి**

### రాహుల్ ఆరోపణలు అవాస్తవం: ఈసీ

దిల్లీ: కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆరోపించిన ఓట్ల చోరీ అవాస్తవమని ఎన్నికల సంఘం (ఈసీ) స్పష్టం చేసింది. సోమవారం విపక్ష కూటమి ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ సందర్భంగా ఆయన ఆరోపణలపై ఫ్యాక్ట్‌చెక్ చేశామని, అవాస్తవమని తేలిందని పేర్కొంది. బిహార్‌లో జరిగిన ప్రత్యేక సమగ్ర సవరణలో (ఎస్ఐఆర్) పారదర్శకంగా వ్యవహరించామని పేర్కొంటూ సంబంధిత పత్రాలను విడుదల చేసింది. ఆర్జేడీ, కాంగ్రెస్, సీపీఐ ప్రతినిధుల ధ్రువీకరణ పత్రాలను అందులో ఉంచింది.

### దేశాన్ని అస్థిరపరచడానికి విపక్షాల కుట్ర భాజపా ధ్వజం

దిల్లీ: విపక్షాల ర్యాలీపై భాజపా విరుచుకుపడింది. దేశంలో అరాచకత్వానికి, అస్థిరతకు ఆ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని ధ్వజమెత్తింది. వేరే అంశాలు లేక ఓట్ల చోరీని రాహుల్ గాంధీ ప్రస్తావిస్తున్నారని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యానించారు. జాతి వ్యతిరేక శక్తుల ఒత్తిడికి తలొగ్గి రాహుల్ గాంధీ పని చేస్తున్నారని మరో మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ విమర్శించారు. ఆయనతోపాటు ఇండియా కూటమి నేతలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# మా హయాంలో చేసిన అప్పులపై రేవంత్ చెబుతున్నవన్నీ అబద్ధాలే

కేసీఆర్ ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పు చేసిందన్న సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వం గట్టి సమాధానం ఇచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు రోపిస్తున్నట్టుగా తమ హయాంలో రాష్ట్ర అప్పు 8 లక్షల కోట్లు కాదని, కేవలం 3.5 లక్షల కోట్లు మాత్రమే అన్న నిజాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వమే అంగీకరించిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల విషయంలో రేవంత్ రెడ్డి అండ్ గ్యాంగ్ చేసిన ఆరోపణలు పచ్చి అబద్ధాలన్న సంగతి పార్లమెంట్‌లో ఈ రోజు నిరూపించబడిందని తెలిపారు. గత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని దిగజార్చడానికి రూ. 8 లక్షల కోట్ల అప్పులంటూ నిరాధార ప్రచారానికి దిగిన రేవంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ముఖం ఎక్కడ పెట్టుకుంటారని కేటీఆర్ నిలదీశారు. తాము అధికారం నుంచి దిగిపోయిన తర్వాత అంటే 2024 మార్చి 31 నాటికి తెలంగాణ ప్రభుత్వ అప్పు రూ. 3,50,520.39 కోట్లు మాత్రమేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ అనవసరంగా అప్పులు చేయలేదని కేటీఆర్ అన్నారు. సంక్షేమ పథకాలకే కాకుండా, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ఆస్తుల సృష్టి కోసమే తెచ్చిన అప్పులను ఉపయోగించిందన్నారు.

మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు వివిధ మౌలిక సదుపాయాల

కల్పన కోసం ఆ నిధులను ఖర్చు చేసిందని తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ అప్పులు రూ. 3,50,520.39 కోట్లు అయితే, అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆస్తుల విలువ రూ. 4,15,099.69 కోట్లుగా ఉందని పేర్కొన్నారు. అంటే, అప్పుల కంటే ఆస్తుల విలువ రూ. 64,579 కోట్లు ఎక్కువని వివరించారు.

# రాహుల్‌కు నోటీసులా? వాళ్లెవరు?

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కర్ణాటక రాష్ట్ర ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేయడంపై ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీకి నోటీసులు ఇచ్చే అధికారం ఎన్నికల సంఘానికి లేదని ఆయన సోమవారం స్పష్టం చేశారు. అవసరమైతే తామే ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ, "రాహుల్ గాంధీకి నోటీసులు ఇవ్వడానికి వాళ్లెవరు? వాళ్లను నోటీసులు ఇవ్వమనండి. నోటీసులు ఇచ్చే అధికారం మాకుంది, మేమే వాళ్లకు నోటీసులు పంపిస్తాం" అని డీకే శివకుమార్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యబద్ధంగా తాము ఎన్నికల్లో గెలిచామని, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించే హక్కు మాత్రమే ఈసీకి ఉందని, తమకు నోటీసులు జారీ చేసే హక్కు లేదని ఆయన అన్నారు. ఈసీ నోటీసులపై చట్టపరంగా స్పందిస్తామని తెలిపారు.

### అసలేం జరిగింది?

ఎన్నికల్లో మోసం జరిగిందంటూ రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు సమర్పించాలని కోరుతూ కర్ణాటక రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) వి. అన్బుకుమార్ ఆదివారం ఆయనకు నోటీసులు జారీ చేశారు. ఆగస్టు 7న ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో షకున్ రాణి అనే మహిళ రెండుసార్లు ఓటు వేశారని రాహుల్ ఆరోపించారు. పోలింగ్ అధికారి రికార్డుల ప్రకారమే తాను ఈ విషయం చెబుతున్నానని, అందుకు సంబంధించిన పత్రాన్ని కూడా ప్రదర్శించారు.

అయితే, రాహుల్ చూపించిన పత్రం అధికారికమైనది కాదని సీఈఓ తన నోటీసులో పేర్కొన్నారు. తాము జరిపిన ప్రాథమిక విచారణలో షకున్ రాణి ఒక్కసారే ఓటు వేసినట్లు తేలిందని వివరించారు. ఈ నేపథ్యంలో, షకున్ రాణి గానీ, మరెవరైనా గానీ రెండుసార్లు ఓటు వేశారని నిర్ధారణకు రావడానికి మీ వద్ద ఉన్న ఆధారాలను, సంబంధిత పత్రాలను సమర్పించాలని రాహుల్ గాంధీని ఆ నోటీసులో కోరారు. దీని ఆధారంగా తాము పూర్తిస్థాయి విచారణ చేపడతామని తెలిపారు.

ఈ నెల 8న జరిగిన ఓ ర్యాలీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, గత 10 ఏళ్ల ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, వీడియో రికార్డింగ్‌లను భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అలా చేయకపోతే, ఈసీఐ నేరాన్ని దాచిపెడుతున్నట్లేనని ఆయన ఆరోపించారు.

# వీధుల్లో కుక్కలు వద్దు.. వెంటనే తరలించండి

- మొదటి పేజీ తరువాయి

తరలించాలని సోమవారం స్పష్టం చేసింది. ఈ ప్రక్రియకు ఎవరైనా అడ్డుతగిలితే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని, కోర్టు ధిక్కరణగా పరిగణిస్తామని హెచ్చరించింది. పెరిగిపోతున్న కుక్కకాటు ఘటనలు, రేబిస్ మరణాలపై వచ్చిన వార్తలను సుమోటోగా స్వీకరించిన జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు విచారణ చేపట్టింది. "ఇది ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన విషయం. ఇందులో ఎలాంటి భావోద్వేగాలకు తావులేదు. తక్షణమే చర్యలు తీసుకోవాలి" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. వీధి కుక్కల సమస్యపై కేవలం కేంద్ర ప్రభుత్వం వాదనలు మాత్రమే వింటామని, జంతు ప్రేమికులు లేదా ఇతర సంస్థల పిటిషన్లను అనుమతించేది లేదని స్పష్టం చేసింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలోని మున్సిపల్ అధికారులు తక్షణమే ప్రత్యేక డాగ్ షెల్టర్లను ఏర్పాటు చేయాలని కోర్టు ఆదేశించింది. కుక్కలను పట్టుకోవడం, స్టెరిలైజేషన్, టీకాలు వేయడంలో శిక్షణ పొందిన సిబ్బందిని నియమించాలని సూచించింది. షెల్టర్ల నుంచి కుక్కలు తప్పించుకోకుండా సీసీటీవీలు ఏర్పాటు చేయాలని, కుక్కకాటు ఘటనలపై ఫిర్యాదుల కోసం వెంటనే హెల్ప్‌లైన్ ప్రారంభించాలని స్పష్టం చేసింది. అవసరమైతే ఈ పని కోసం ప్రత్యేక దళాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని సూచించింది. గతంలో కుక్కల తరలింపు కోసం ఒక స్థలాన్ని గుర్తించగా, జంతు హక్కుల కార్యకర్తలు స్టే ఆర్డర్ తెచ్చారని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. "క ఒతమంది జంతు ప్రేమికుల కోసం మన పిల్లలను బలివ్వలేం" అని వ్యాఖ్యానించింది. తరలింపును అడ్డుకునే ఉద్దేశంతో వీధి కుక్కలను దత్తత తీసుకోవడానికి కూడా అనుమతించేది లేదని తేల్చి చెప్పింది. షెల్టర్లకు తరలించిన ఏ ఒక్క కుక్కను కూడా తిరిగి వీధుల్లోకి వదలకూడదని, ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని కోర్టు హెచ్చరించింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ మధ్య ఢిల్లీలో 49 రేబిస్ కేసులు, 35,198 కుక్కకాటు ఘటనలు నమోదైనట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. పరిస్థితి తీవ్రంగా ఉందని, తక్షణ చర్యలు అత్యవసరమని కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

## రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించాలన్నదే ప్రభుత్వ సంకల్పం

- మొదటి పేజీ తరువాయి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగాన్ని మనం కాపాడుకోవాలని..రాజ్యాంగం ద్వారానే దేశం ఆర్థికంగా ముందుకు వెళ్తోందని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే రాహుల్ గాంధీ ఎలక్షన్లలో బీజేపీ పై పోరాటం చేస్తున్నారని అన్నారు.

%ూూూ =జూాణ% : హైడ్రాలో పనిచేసే ఎవరి జీతాలూ తగ్గించం..

ఆర్థిక పరమైన ఇబ్బందులున్నా రాష్ట్ర ప్రభుత్వం దళితులకు, బీసీలకు అందరికీ మేలు చేస్తోందని అన్నారు మంత్రి వివేక్. నిరుపేద విద్యార్థులు చదువుకునే గవర్నమెంట్ స్కూళ్లలో విద్యా వ్యవస్థను పటిష్టం చేసేటందుకు సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని... ఇందులో భాగంగా 10 వేల టీచర్ల ఉద్యోగాలు భర్తీ చేసారని అన్నారు మంత్రి వివేక్.

ఇందిరాగాంధీ వల్లనే నాడు పేదలకు అసైన్డ్ భూముల పట్టాలు ఇచ్చారని... మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.

## యుద్ధం ఆపేలా సాయం చేయండి: ప్రధాని మోదీకి జెలెన్స్కీ ఫోన్

- మొదటి పేజీ తరువాయి

ఆక్రమణ ప్రయత్నాలను కొనసాగిస్తోందని, కాల్పుల విరమణకు అంగీకరించడానికి సుముఖత చూపడం లేదని జెలెన్ స్కీ నొక్కి చెప్పారు. శాంతి స్థాపనకు భారత్ సాయం కోరిన జెలెన్ స్కీ..ఉక్రెయిన్, రష్యా సంక్షోభానికి తెరదించేలా చూపే ఎలాంటి పరిష్కారం అయినా ఉక్రెయిన్ ను దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. యుద్ధం ఆపేలా అంతర్జాతీయంగా వత్తిడి తీసుకురావాలని కోరారు.

### భారత్ వైఖరి..మోదీ స్పందన..

ఉక్రెయిన్ లో త్వరలో శాంతి నెలకొనాలని, ఉక్రెయిన్ ప్రజలకు తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.ఇరు దేశాల మధ్య స్నేహ సంబంధం బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు ప్రధాని మోదీ. ఈ వివాదానికి శాంతియుత పరిష్కారం కోసం భారతదేశం దీర్ఘకాలంగా వాదిస్తున్న వైఖరిని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. శాంతి పునరుద్ధరణకు న్యూఢిల్లీ నిబద్ధతను పునరుద్ఘాటించారు. భారత్ ఉక్రెయిన్ ద్వైపాక్షిక సంబంధాలలో పురోగతిని ఇద్దరు నేతలు సమీక్షించారని, పరస్పర ఆసక్తి ఉన్న వివిధ రంగాలలో సహకారాన్ని మరింతగా పెంచుకునే అవకాశాలను చర్చించారని ప్రధాని కార్యాలయం తెలిపింది.

## వారం ముందుగానే వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు క్లోజ్!

- మొదటి పేజీ తరువాయి

పార్లమెంట్ సమావేశాలు షెడ్యూల్ కు ముందే ముగిస్తే.. కొన్ని బిల్లులకు, డిస్కషన్లకు తక్షణ ప్రాముఖ్యత ఇస్తారు. ఈ ప్రతిపాదిత మార్పుకు అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మొత్తంగా పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈసారి వివరించిన షెడ్యూల్ కంటే ఒక వారం ముందే ముగిసే అవకాశాలు ఉన్నాయి. దీనికి సంబంధించి పార్లమెంటరీ సంబంధిత శాఖ అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రతిపక్షాల తీవ్ర నిరసనలు ఉన్నప్పటికీ సోమవారం ఒకే రోజు మొత్తం తొమ్మిది బిల్లులను పార్లమెంటు ఆమోదించింది.- లోక్‌సభలో నాలుగు ,రాజ్యసభలో ఐదు బిల్లులను ఆమోదించారు. వీటిలో ఆదాయపు పన్ను బిల్లు, పన్ను చట్టాలు (సవరణ) బిల్లు, మణిపూర్ బడ్జెట్ ,మణిపూర్ GST బిల్లు వంటి కీలక చట్టాలు ఉన్నాయి.

### పార్లమెంట్‌లో ప్రతిపక్షాల గందరగోళం

సోమవారం నాటి పార్లమెంట్ సమావేశాలు ప్రతిపక్ష ఎంపీల తీవ్ర నిరసనలతో ప్రారంభమయ్యాయి.కానీ అధికార పార్టీ బిల్లులను ఆమోదించాలని దృఢంగా నిశ్చయించుకుంది. ఫలితంగా లోక్‌సభ నాలుగు బిల్లులను ఆమోదించగా, రాజ్యసభ ఐదు బిల్లులను ఆమోదించింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ఆదాయపు పన్ను బిల్లు ,పన్ను చట్టాల (సవరణ) బిల్లును ప్రవేశపెట్టారు. రెండూ చర్చ లేకుండానే ఆమోదించారు. మిగతా రెండు బిల్లులు ఆమోదం పొందే ముందు స్వల్ప చర్చలు జరిగాయి.

### భారత పార్లమెంటులో సైన్ డై అంటే ..

పార్లమెంటు ..లోక్‌సభ లేదా రాజ్యసభ - నిరవధికంగా వాయిదా పడినప్పుడు తదుపరి సమావేశానికి నిర్దిష్ట తేదీని నిర్ణయించకుండానే సెషన్‌ను ముగించడం జరుగుతుంది. ఇది సాధారణ వాయిదా నుంచి భిన్నంగా ఉంటుంది..ఇక్కడ సభ ఆగి, నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం తరువాత తిరిగి సమావేశమవుతుంది. సాధారణంగా సెషన్ పని పూర్తయిన తర్వాత ప్రిసైడింగ్ ఆఫీసర్ - లోక్‌సభ స్పీకర్ లేదా రాజ్యసభ చైర్మన్ - నిరవధికంగా వాయిదా వేసే నిర్ణయం తీసుకుంటారు. తరువాత భారత రాష్ట్రపతి అధికారికంగా సభను ప్రోరోగ్ చేస్తారు.

## పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికలకు సర్వం సిద్ధం

- మొదటి పేజీ తరువాయి

ఈ రెండు జడ్పీటీసీ స్థానాల్లో 11 మంది చొప్పున అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. కాగా, పులివెందుల నుంచి వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న సునీల్ యాదవ్ బరిలో ఉన్నారు.

### పోలింగ్ బూత్‌లు మార్చాలన్న వైసీపీ పిటిషన్ తిరస్కరణ

అంతకు ముందు పోలింగ్ బూత్‌లను వేరే చోట ఏర్పాటు చేశారంటూ హైకోర్టులో వైసీపీ వేసిన పిటిషన్ పై విచారమ జరిగింది. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. పోలింగ్ బూత్‌ల మార్పులో జోక్యాన్ని ఏపీ హైకోర్టు నిరాకరించింది.

## సీఎల్పీ లీడర్‌గా ఉన్నందుకు సీఎం పదవి ఆశించా..

- మొదటి పేజీ తరువాయి

చెప్పారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు ఎలా కట్టాలో ఏపీ ప్రభుత్వానికి తెలిస్తే... ఆ ప్రాజెక్టును ఎలా ఆపాలో తమకు తెలుసని భట్టి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై నివేదికను అసెంబ్లీలో పెడతామని... అవినీతికి పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో అసెంబ్లీ నిర్ణయిస్తుందని చెప్పారు.

# “మహారాష్ట్ర, ఒడిస్సాలో క్రైస్తవ వ్యతిరేక వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా ఆగ్రహం

- వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ ఉపాధ్యక్షులు డా. పీటర్ నాయక్ లకావత్ తీవ్ర ఖండన”



**సికె న్యూస్ ప్రతినిధి**:మహారాష్ట్రలో బీజేపీ ఎమ్మెల్యే గోపిచంద్ పడల్కర్ క్రైస్తవ పాస్టర్లు మరియు వారి కుటుంబాలను లక్ష్యంగా చేసుకొని చేసిన హింసాత్మక, ద్వేషపూరిత రెచ్చగొట్టే వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.
విషయానికోస్తే ఛత్తిష్ ఘర్ద్ లో ఇద్దరు క్రైస్తవ సిస్టర్స్ పై జరిగిన అక్రమ అరెస్టును మరువకముందే మరో రెండు రాష్ట్రాల్లో చెలరేగిన హింసాత్మక, ద్వేషపూరిత, రెచ్చగొట్టే వ్యాఖ్యలపై వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ ఉపాధ్యక్షులు డా. పీటర్ నాయక్ లకావత్ మాట్లాడుతూ, భారత్ లో మానవత్వాన్ని మరిచి మతపిచ్చిపట్టి మనిషికి మనిషికి మధ్యలో మతంపేరుతో లేనిపోని అపోహలు సృష్టించి శాంతి భద్రతలకు విఘతం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, ప్రజాస్వామ్యంలో రాజ్యంగానికి విరోదంగా, మానవ హక్కుల పరిరక్షణకు వ్యతిరేకంగా పనిచేసే వారిని వారు ఎంతటివారైనా చట్టం చూస్తూ ఊరుకోబోదని డా పీటర్ నాయక్ తీవ్రంగా ఖండించారు.
ఈ క్రమములో వారు మాట్లాడుతూ, అందరు మనుష్యులే... ఇక్కడ అన్ని మతాల వారికి ఎవరి మతంపై వారికి సంపూర్ణధికారం మరియు స్వేచ్ఛ ఉందని వారు పేర్కొన్నారు. ఎవరు ఏ రంగంలో ఉంటే ఆ వ్యవస్థకు నైతిక విలువలు తెచ్చేలా పనిచేస్తే ప్రజలు సంతోషిస్తారు. అంతేకాదు ఈ దేశం యొక్క ఉన్నతిని కోరి ప్రపంచం మన దేశాన్ని కొనియాడేల మంచి పౌరులు అనిపించుకుంటారు.
జూలై 8న పుణే క్రైస్తవ ఫోరమ్ ఆధ్వర్యంలో పుణే జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట శాంతియుత నిరసన నిర్వహించబడింది. ఈ సందర్భంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే పడల్కర్‌ను తక్షణమే అనర్హుడిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నేడు జూలై 11న ముంబై ఆజాద్ మైదాన్‌లో మరో పెద్ద శాంతియుత నిరసన చేపట్టనున్నారు అని వారు చెప్పారు.
క్రైస్తవ సంఘాల ప్రకటన ప్రకారం, జూన్ 17న సంగ్లీ (కుప్వాడ్)లో నిర్వహించిన టార్చ్ మార్చ్ సందర్భంగా పడల్కర్ గారు, పాస్టర్‌పై దాడి చేస్తే రూ. 3 లక్షలు, అవయవాలు విరగ్గొడితే రూ. 5 లక్షలు, పాస్టర్ మరియు కుటుంబాన్ని హత్య చేస్తే రూ. 11 లక్షల బహుమతి ప్రకటించినట్లు మా దృష్టికి వచ్చింది . ఇది హింసకు ప్రేరేపించడమే కాకుండా సామాజిక సౌహార్ధానికి తీవ్రమైన ముప్పు అని నిరసనకారులు పేర్కొన్నారు. వారిని ఇబ్బంది పెట్టె హేయమైన చర్యలను మానుకోవాలి.
వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ ఉపాధ్యక్షులు డా. పీటర్ నాయక్ లకావత్ మాట్లాడుతూ %-% “మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుంటే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నిశ్చేష్టులుగా చూడడం ఆందోళనకరం. ఇటువంటి నిర్లక్ష్యం ప్రపంచంలో ఏ దేశానికీ గాని, ప్రాంతానికీ గాని మంచిది కాదు. కాబట్టి వెంటనే స్పందించి గోపిచంద్ ఎమ్మెల్యేపై చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకోవాలి” అని వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ ఉపాధ్యక్షులు డా. పీటర్ నాయక్ డిమాండ్ చేశారు.

# రైతు భీమా దరఖాస్తుల స్వీకరణ,



**ఆగస్టు 11 (సీ కే న్యూస్)** చేగుంట చేగుంట మండలంలో రైతు బీమా పథకం ప్రారంభం, సోమవారం నాడు, దరఖాస్తుల స్వీకరణ,
05-06-2025 నాటికి భూభారతి పోర్టల్‌లో డిజిటల్ సైన్ చేసిన పట్టాదారు పాస్ బుక్ ఉన్న రైతు అర్హులు 18 నుండి 59 సంవత్స రాల వయస్సు (పుట్టిన తేదీ 14-08-1966 నుండి 14-08-2007 వరకు, రెండు తేదీలు కలుపుకొని) ఉన్నవారు మాత్రమే అర్హులు.
సంబంధిత రైతే స్వ యంగా వచ్చి రైతు వేదికలో దరఖాస్తు అందజేయాలి. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఎటువంటి దరఖాస్తు స్వీకరించబడదు.
చివరి తేదీ - 13.08.2025
జతచేయవలసిన పత్రాలు
దరఖాస్తు ఫారం రైతు ఆధార్ కార్డు జిరాక్స్
రైతు భూమి పాస్ పుస్తకం జిరాక్స్
నామినీ ఆధార్ కార్డు జిరాక్స్
మీ వ్య వసాయ విస్తరణ అధికారి ని రైతు వేదిక లో కలిసి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి యం, హరి ప్రసాద్ తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, హరి ప్రసాద్, మాధవి, రైతులు పాల్గొన్నారు

# విద్యార్థులకు చదువుతో పాటు మంచి ఆరోగ్యం కూడా అత్యంత ముఖ్యం.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.
- నులిపురుగుల నివారణ మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు.
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 11,**విద్యార్థుల విద్యా ప్రగతికి శారీరక, మానసిక ఆరోగ్యం కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. అంతర్జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా, సోమవారం పాల్వంచ బొల్లారిగూడెం మైనారిటీ పాఠశాలలో నిర్వహించిన జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమమునకు స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.
కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటేనే చదువులో పూర్తి స్థాయి దృష్టి పెట్టగలరని, అందుకే నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ప్రాధాన్యత వహిస్తోందని తెలిపారు. నులిపురుగులు శరీరంలో ఉండటం వలన పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, ఆకలి తగ్గడం, అలసట, కడుపు నొప్పి, వికారం, విరోచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని, ఇవి వారి శారీరక ఎదుగుదల, చదువులో ఏకాగ్రత, మానసిక అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతాయని వివరించారు.
ఈ సమస్యలను నివారించడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంను ప్రతి సంవత్సరం విజయవంతంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఆల్బెండజోల్ మాత్రలు నులిపురుగులను పూర్తిగా నిర్మూలించడంలో, రోగ నిరోధక శక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.
జిల్లా వ్యాప్తంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల 3,36,136 మంది పిల్లలు మరియు యువతకు ఈ మాత్రలు



అందించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి వైద్య ఆరోగ్య శాఖతో పాటు అన్ని సంబంధిత ప్రభుత్వ శాఖలు, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి పాఠశాల, వసతి గృహం, అంగన్వాడీ కేంద్రం, కళాశాలలో ఈ మాత్రలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ. నులిపురుగుల నివారణ మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకపోవడంతో పాటు, ఎలాంటి అపోహలు పెట్టుకోకూడదని ప్రజలకు, తల్లిదండ్రుల కు అవగాహన కల్పించాలని కోరారు. మధ్యాహ్న భోజనం అనంతరం మాత్రలు ఇవ్వాలని, 1%-%2 సంవత్సరాల వయసు పిల్లలకు సగం మాత్ర, 2%-%19 సంవత్సరాల వారికి పూర్తి మాత్ర నమిలి మింగేలా చేయాలని సూచించారు. ఆగస్టు 18 వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమం లో జిల్లా వ్యాప్తంగా 19 ఏళ్ల లోపు ప్రతి ఒక్కరికి మాత్రలు అందించడానికి సంబంధిత శాఖలు సమన్వయంతో కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. నులిపురుగులు పిల్లల ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రధాన కారణమని, వాటి నివారణ ద్వారా పిల్లలు ఆరోగ్యవంతంగా, చదువులో ప్రతిభ కనబరుస్తారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జయలక్ష్మి, సిపిఓ సంజీవరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బోధక సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీ కి రాజకీయ పార్టీలు సహకరించాలి.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 11,** స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీ తోపాటు అవసరమైన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి వీణగోపాల్ తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే కాకుండా అంతకు ముందుగా కూడా ఓటర్ల జాబితా సవరణలు, క్లైములు, అభ్యంతరాల పరిష్కారం మరియు అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, మార్పు వంటి అంశాలపై తగిన సలహాలు, సూచనలు తీసుకుని అందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని భారత ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. ఆ మేరకు ప్రతినెలా గుర్తింపు పొందిన వివిధ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను తీసుకుని ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు చురుగ్గా ఉండి వారి దృష్టికి వచ్చిన ఎన్నికల అంశాన్ని ఏమైనా ఉంటే వాటిని సమావేశంలో తెలియజేయాలన్నారు. ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిదిద్దడం వలన స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారవుతుందని అన్నారు. ప్రతి బిఎల్ఓ కు ఒక బూత్ స్థాయి ఏజెంట్ను తప్పనిసరిగా




నియమించాలని, రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను నిర్మించుకోవాలని కలెక్టర్ సూచించారు. సమయంలో హడావుడి చేయకుండా ముందుగానే పోలింగ్ కేంద్రాలు లో మౌలిక సదుపాయాలు కల్పన, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు వంటి వాటిపై లిఖితపూర్వకంగా తెలియజేయాలని తద్వారా వాటిని పరిష్కరిస్తామన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కు పొందవచ్చని, ఇందుకోసం ఇందుకోసం వారు ఆన్లైన్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ఆ దిశగా రాజకీయ పార్టీలు అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు.
ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ,ఎలక్షన్ సెల్ సూపర్డెంట్లు ,ముజాహిద్, రంగ ప్రసాద్ , భారతీయ జనతా పార్టీ జనతా పార్టీ నోముల రమేష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ లక్ష్మణ్ అగర్వాల్, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా అన్నవరపు సత్యనారాయణ, కమ్యూనిస్టు పార్టీ ఇండియా శ్రీనివాస్, ఆమ్ ఆఫ్ ది పార్టీ రాంబాబు, భారతీయ రాష్ట్ర సమితి పార్టీ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సాయిగూడెం గ్రామంలో ఘనంగా కీర్తిశేషులు తుమ్మల నరసయ్య రెండో వర్ధంతి.

**కుటుంబ సభ్యుల అభిమానుల మధ్య ఘన నివాళులు.**

**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 11.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామం,నరసయ్య గూడెం గ్రామం లో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వలిగొండ మండలం మాజీ ఎంపీపీ అరూరుగ్రామ%శీ% సర్పంచ్, కీర్తిశేషులు తుమ్మల నరసయ్య గారి రెండవ వర్ధంతిని ఘనంగా వారి కుటుంబ సభ్యులు తుమ్మల శ్రీను తుమ్మల శ్రీధర్ కలసి నిర్వహించినారు.
నరసాయగూడెం గ్రామంలో అయినా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన తదనంతరం, అరూర్ గ్రామానికి వెళ్లి అక్కడ తుమ్మల నరసయ్య సేవా సమితి కమిటీ సభ్యుల సమక్షంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి, రెండవ వర్ధంతి నిర్వహించినారు,ప్రముఖులు మండల స్థాయి నాయకులు మాజీ ఎంపీపీ రమేష్
డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి బద్దం సంజీవరెడ్డి జక్కజంగారెడ్డి బత్తిని సహదేవు చెరుకు శివయ్య గౌడ్ పులిపలుపులరాములు గౌడ్ మాజీ ఎంపీటీసీ రామిరెడ్డి ఎస్కే రసూల్ పాశం సత్తిరెడ్డి కనుకల కిష్టయ్య బందారు నరసింహారెడ్డి జినుకల కృష్ణ బండి రవి కనకాచారి ఆవుల స్వామి కసిర బోయిన లింగయ్య బుర్ర నరసింహ తుమ్మల నరసయ్య కుటుంబ సభ్యులు అందరూ కలిసి రెండవ



వర్ధంతిని ఘనంగా నిర్వహించినారు.
మీడియాతో మాట్లాడుతూ తుమ్మల నరసయ్య సేవాసమితి సమక్షంలో తుమ్మల నరసయ్య ఆశయాలను కొనసాగించాలని కోరినారు.

# రూ. 22 లక్షల గంజాయి పట్టివేత..

- ఒరిస్సా నుంచి హైదరాబాద్‌కు కారులో తరలీస్తున్న 43 కేజీల గంజాయి స్వాధీనం.
- కారుతో పాటు రాజస్థాన్‌కు చెందిన వ్యక్తి అరెస్టు..
- ఒరిస్సా నుంచి హైదరాబాద్‌కు కారులో తరలిస్తున్న 43 కేజీల గంజాయిని తరలిస్తుండగా ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ టీమ్ పట్టుకున్నారు.
- పట్టుకున్న గంజాయి విలువ రూ.22 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 11,**హైదరాబాద్‌కు చెందిన ఒక అద్దెకారును కిరాయికి తీసుకొని కారులో ఒరిస్సా ప్రాంతానికి వెళ్లి అక్కడి నుంచి కారులో 43 కిలోల గంజాయిని తీసుకవస్తు ఉండగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీం కు పట్టుబడ్డాడు. సురేందర్ సింగ్ (23) రాజ్‌కోట్, రాజస్థాని స్వంత స్వగ్రామం. కాని చాల కాలంగా హైదరాబాద్ లో నివాసముంటున్న సురేందర్ గత కొంత కాలంగా గంజాయి అమ్మకాలు సాగిస్తున్నాడని విచారణలో వెల్లడయ్యింది.
భద్రాచలం ఇసుక స్టాండ్ సమీపంలో ఎన్ ఫోర్స్‌మెంట్ ఖమ్మం టీమ్ ఎస్సై శ్రీధర్ రావు, హెడ్ కానిస్టేబుళ్లు ఎంఏ ఖరీమ్, జి . బాలు, కానిస్టేబుళ్లు వెంకట్, సుధీర్, హరిష్, వీరబాబు, ఉపేందర్‌లు కలిసి పక్కా సమాచారం మేరకు వాహనాల తనిఖీలు చేపట్టారు. తెలంగాణకు చెందిన కారులో గంజాయిని స్వాధీనం చేసుకొని భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. గంజాయిని పట్టుకున్న ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ షానవాజ్ ఖాసీం, ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ జి .గణేష్ అభినందించారు.

# మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణికి 71 దరఖాస్తులు

**సికె న్యూస్ ప్రతినిధి**: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి లతో కలిసి కలెక్టరు (71) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక
మంగళవారం | తెలంగాణ
12 ఆగస్టు 2025
cknews7484@gmail.com

Follow: @cknews

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఆగస్టు 11,** కొత్తగూడెం ప్రగతి మైదానంలో జరగనున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి, పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులతో సన్నాహక సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రగతి మైదానంలో ప్రధాన వేదిక, సీటింగ్, అతిథుల వసతులు సక్రమంగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం దృష్ట్యా వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. వేడుక ప్రాంగణంలో 108 అంబులెన్స్, వైద్య బృందాలను సిద్ధంగా ఉంచి, అవసరమైన మందులు, ప్రథమ చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖకు ఆదేశించారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని, అలాగే వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, అటవీ, విద్య, వైద్యం, పంచాయతీరాజ్, ఆర్టీసీ తదితర శాఖల పనితీరును ప్రతిబింబించే స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రోటోకాల్ ప్రకారం అధికార అతిథులకు ఆహ్వానాలు పంపించడంతో పాటు, జాతీయ పతాకం గౌరవానికి భంగం కలగకుండా అన్ని ఏర్పాట్లలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల ద్వారా దేశభక్తి గీతాలు, నృత్యాలు, నాటికలు నిర్వహించి జాతీయ భావన పెంపొందించాలని కలెక్టర్ సూచించారు. ప్రశంసా పత్రాల బహూకరణ కోసం శాఖల వారీగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగుల పేర్లను నిర్ణీత గడువు లోపు సమర్పించాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు విజయవంతంగా సాగేందుకు కృషి చేయాలని, జిల్లా ప్రజల్లో జాతీయ భావన పెంపొందేలా వేడుకలు నిర్వహించాలన్నది కలెక్టర్ ఆదేశించారు.

ఈ సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీని విజయవంతం చేయాలి

- 42 శాతం రిజర్వేషన్ జీవో విడుదల చేయాలి.
- పల్లగొర్ల మోదీరాందేవ్



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 11.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.
ఓబీసీ సమస్యల పైన ఆగస్టు 18 19 న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భువనగిరి పట్టణ కేంద్రంలో విద్యార్థులతో కలిసి కరపత్రం ఆవిష్కరణ చేసి అభివాదం చేశారు %దీఎ% విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ వారు మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ %వీ% ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలోలి బీసీ సమస్యల పరిష్కారం కోసం జాతీయ సెమినార్,జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమానికి తరలిరావాలని అన్నారు చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అలాగే %బాజ, గా,దీజ% బీసీ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని దేశవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేయాలని కేంద్రంలో బీసీ ప్రత్యేక మంత్రుత్వ శాఖ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయమూర్తులలో ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని రానున్న బడ్జెట్లో బీసీలకు రెండు లక్షల కోట్లు కేటాయించాలని అలాగే విద్యారంగానికి కూడా పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని దేశంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని గవర్నమెంట్ సంస్థలో ప్రైవేటీకరణ నిషేధించాలని బీసీ క్రిమిలేయర్ ను ఎత్తివేయాలని ప్రమోషన్లలో రిజర్వేషన్లు వర్తింపజేయాలని బీసీలంట్లే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగనే చూస్తున్నారు ఉద్యోగాలలో బీసీలు 7 శాతం గిట్ల లేకపోవడం సిగ్గుచేటు రాజకీయంగా 12 శాతం దాటలేదు బీసీలు రాష్ట్ర ప్రభుత్వం ఏమో బీసీలకు స్థానిక సంస్థల 42% రిజర్వేషన్ అని చెప్పి దాన్ని అమలు చేయకుండా జాప్యం చేస్తున్నారు బీసీలకు రాను ఎన్నికల్లో 42% జీవో తీసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని సంక్షేమాష్టలకు సొంత భవనాలు నిర్మించాలని మెస్చార్జులు 3,000లకు పెంచాలని ,,, రాష్ట్ర ప్రభుత్వం బీసీల కోసం ఢిల్లీలో సవతి తల్లి ప్రేమతో ధర్నా చేస్తున్ననారు బీసీ బిల్లుకు మద్దతు అని చెప్పి ఇంతవరకు దాని ఊసే లేదు స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ లేకుండా ఎన్నికల నిర్వహిస్తే రాష్ట్ర ప్రభుత్వాన్ని అగ్నిగుండం చేసుకొని హెచ్చరించారు ఈ సమావేశంలో సంపత్, మంజుల, శిరీష గౌడ్, ఉమా రెడ్డి, స్నేహ, రమాదేవి, ఉదయ్ శ్రీ, మానస, ప్రత్యూష, విగ్నేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## మారెళ్ళ మల్లికార్జున రావు ని పరామర్శించిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**ఆగష్టు 11 తల్లాడ ప్రతినిధి విజయ్:**తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెళ్ళ మల్లికార్జున రావు ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకొకున్న కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు కాపా సుధాకర్ మల్లికార్జునరావు ని మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆరోగ్య పరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, జక్కంపూడి కిషోర్, బొడ్డు వెంకటేశ్వరరావు, సామినేని రామ అప్పారావు, దివెల. కిష్టయ్య,కటికి కిరణ్, షేక్ జమాల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన భక్తులు..





- వ్యవస్థాపక ఆలయ ధర్మకర్త రాజనర్సు
- గంగమ్మ తల్లి నల్ల పోచమ్మ అమ్మవారు వనకన్యలు పోతురాజుల నృత్యాలు పలువురి ఆకట్టుకున్నాయి
- సెల్ఫీలతో పలువురు భక్తులు పోటీపడ్డారు

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 11,**కొత్తగూడెం లో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారి దేవస్థానం సెంట్రల్ పార్క్ ఏరియా బంగ్లాదేశ్ ఏరియా లక్ష్మీదేవి పల్లి మండలం లో వ్యవస్థాపక ఆలయ ధర్మకర్త పల్ల రాజనర్సు ఆధ్వర్యంలో శ్రావణ మాస బోనాల జాతర ఊరేగింపు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా లేపాక్షి హెూటల్ వద్ద నుండి పూజా అనంతరం రథంపై కూర్చున్న అమ్మ వారిని ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా రైతు బజార్ రైల్వే స్టేషన్ మీదుగా గణేష్ టెంపుల్ లక్ష్మీదేవి పల్లి సెంట్రల్ పార్క్ వరకు బోనాలు సమర్పించడం కొరకు డీజే లకు నాట్యాలు చేస్తూ బయలుదేరిన భక్తులు. దారి పొడుగుతా వేషధారణలు పోతురాజుల నృత్యాలతో ఊరేగింపుగా శ్రీ పోచమ్మ అమ్మవారికి ఆలయ వద్దకు చేరుకొని మొక్కులు చెల్లించుకున్న భక్తులు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాష కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు చిన్ని సత్యనారాయణ మాజీ ఎంపీటీసీ కొల్లు పద్మ తదితరులు ఈ ఊరేగింపులో పాల్గొని బోనం ఎత్తుకున్నారు. గంగమ్మ తల్లి నల్ల పోచమ్మ అమ్మవారు వనకన్యలు వారు చేసే నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. గంగమ్మ తల్లి నల్ల పోచమ్మ వచ్చి నాట్యం చేసిన విధంగా కన్నులకు కట్టినట్టుగా వేషధారణలు పలువురి భక్తులను ఆకట్టుకున్నాయి. కిరణ్ మెగా ఈవెంట్ వారు ఈ బోనాల ఈవెంట్ ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక ఆలయ ధర్మకర్త రాజనర్సు మాట్లాడుతూ గంగమ్మ తల్లి నల్ల పోచమ్మ వానకన్యలు పోతురాజుల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయని అంగరంగ వైభవంగా శ్రావణ మాస బోనాల జాతరలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పోచమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించినారని మైసమ్మ పెద్దమ్మ ఎల్లమ్మ వంటి పేర్లతో పిలిచే పోచమ్మ తల్లిని మహంకాళి అవతారంగా భావిస్తారని శ్రావణ మాసంలో పోచమ్మ తల్లికి మహిళా పక్షులు ఒక్కపొద్దు నుండి అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పిస్తారని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం అత్యంత భక్తిశ్రద్ధలతో పలువురు భక్తులు బోనాలు సమర్పించారని ఆలయ ధర్మకర్త రాజనర్సు అన్నారు.



## ఎటపాక రహదారిలో ఇరుక్కుపోయిన టిప్పర్ భారీగా ట్రాఫిక్ జామ్.





- జేసీబీతో మరమ్మతులు చేసిన డా" జమాల్ ఖాన్.
- వైద్యంలోనే కాదు సాయంలోనూ ముందుంటున్న జమాల్ ఖాన్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 11,**
భద్రాచలం నుండి చర్లకు వెళ్లే ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలలో భద్రాచలం నుండి గౌరవరం వెళుతున్న మెటల్ లోడు టిప్పర్ అదుపుతప్పి గోతిలో పడిపోవడంతో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. గంటల కొలది వ్యవధి కావడం తో రెండు వైపులా భారీ వాహనాలు ఆర్టిసి బస్సులు ప్రైవేటు వాహనాలు చిక్కుకున్నాయి. విషయం తెలుసుకున్న జేకేసిటీ ట్రస్ట్ చైర్మన్ ఎండి జమాల్ ఖాన్ వెంటనే ట్రాఫిక్ వద్దకు వెళ్లి జరిగిన సంఘటనను తెలుసుకొని వెంటనే జెసిబి తెప్పించి గోతులను పూడ్చి రహదారి సౌకర్యాన్ని కల్పించడం తో ఇరు రువైపులా వాహనాల రవాణా క్లియర్ చేశారు. ఇది గమనించిన ఎటపాక పోలీసు సిబ్బంది వాహనాలను అదుపు చేస్తూ భారీ వాహనాలను నియంత్రిస్తూ ట్రాఫిక్ సమస్యను తొలగించారు. టిప్పర్ డ్రైవర్ అనారోగ్యం వలన జ్వర పీడితుడు కావడంతో ఈ ఘటన జరిగిందని తెలియడంతో డ్రైవర్ను తన ఆసుపత్రికి తీసుకువెళ్లి ఆహారం ఇచ్చి చికిత్సలు కూడా జమాల్ ఖాన్ నిర్వహించారు. భారీ స్థాయిలో చర్ల వైపు నుండి ఎటపాక మండలం మీదు గా తెలంగాణ వైపుకు వెళుతున్న ఇసుక లారీల తాకిడికి రోడ్డు ధ్వంసం అయింది. గతంలో స్థానికులు కూడా భారీ స్థాయిలో రాత్రి పగలు తరలి వెళ్తున్న ఇసుక వాహనాల వలన దుమ్ము ధూళితో వాహనదారులు గ్రామస్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన కూడా చేపట్టడం జరిగింది. జమాల్ ఖాన్ సహాయంతో ఈరోజు సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెకేసి ట్రస్ట్ సభ్యులు నటరాజ్, అజీజ్, జావీద్, షాజహాన్ పాల్గొన్నారు.

## గోలియా తండాలో వైభవంగా ముత్యాలమ్మ బోనాలు

- కోలాహలంగా తీజ్ వేడుకలు
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్







**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి , (వెంకటేష్) ఆగస్టు 11,**ఇల్లందు నియోజక వర్గం టేకులపల్లి మండలం గోలియ తండా గ్రామం లో ఆదివారం ఘనంగా ముత్యాలమ్మ కు బోనాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు . ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి వెళ్లి బోనలు గ్రామదేవతకు సమర్పించారు . మహిళలు, గ్రామ ప్రజలు భారీగా మేళ తాళాలు తో డప్పు వాయిద్యాలతో నృత్యం చేసుకుంటూ గ్రామస్తులు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని నాభిశీలకు , బోనాలు కొబ్బరికాయలు సమర్పించారు . అనంతరం ముత్యాలమ్మ తల్లికి పసుపు కుంకుమలతో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు . అనంతరం తీజ్ వేడుకలు ప్రారంభించారు .తీజ్ పండుగ బంజారా, లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది. తీజ్ అనగా గోదుమ మొలకలు అని అర్థం. ఈ పండుగను పెళ్ళి కాని అమ్మాయిలు శ్రావణమాసములో భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజులు అత్యంత వైభవంగా జరుపుకుంటారు. ప్రకృతిని పూజించే బంజారుల సంప్రదాయ పండుగ తీజ్ పండుగ ను ఆదివారం కోలాహలంగా జరుపుకున్నారు. ప్రకృతి కరుణించి పంట పొలాలు సమృద్ధిగా పండుతాయని, వర్షాలు సకాలంలో కురుస్తాయని, మూగజీవాలకు వ్యాధి సోకకుండా దేవతలు కాపాడాతారని నమ్మకంతో పూర్వకాలం నుంచి పండుగను జరుపుకుంటున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. యువతులు, మహిళలు ఆటపాటలతో తీజ్ బుట్టలను ఎత్తుకుని ఊరేగింపుగా ఊరి పొలిమేరకు వెళ్లి అమ్మవార్లకు ప్రత్యేకపూజలు నిర్వహించి , తీజ్ను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ హాజరై తీజ్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ బోడ నిరోషా , మాజీ వార్డు సభ్యులు మూడ్ శాంతి, గోలియాతండ నాయకులు, గ్రామ యూత్ , గ్రామపెద్దలు , గ్రామస్తులు, యువతి యువకులు , మహిళలు పాల్గొన్నారు.

## సెలవులకు ఊరెళ్తున్నారా.. జరభద్రం!

- ఇండ్లకు తాళాలు వేసి దూర ప్రయాణాలు చేసేవారు పోలీస్ వారికి సమాచారం అందించండి.
- ఎస్పీ రోహిత్ రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 11,**వరుసగా సెలవులు రావడంతో చాలా మంది దూర ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు.ఇంటిని వదిలి దూర ప్రయాణాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.ఈ నెల 15,16 మరియు 17 తారీఖులలో వరుస సెలవుల దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, జిల్లా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠా మన జిల్లా పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు పోలీసు వారికి సమాచారం అందిందని తెలిపారు. ఈ దొంగల ముఠా తాళం వేసి ఉన్న ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పోలీసు శాఖ తరపున రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నామన్నారు. ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు పలు సూచనలు చేశారు.దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా,ఫోన్ నెంబర్ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. దీంతో వారి వివరాలను రిజిస్టర్లో నమోదు చేసుకుని ఊర్లెల్లిన వారి ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిదన్నారు. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని సూచించారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచు కోవడం క్షేమం అన్నారు. ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను తమ వెంట తీసుకెళ్లాలి.బ్యాగుల్లో బంగారు నగలు,డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు తమ దగ్గరే పెట్టుకోవాలని సూచించారు.ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభమని తెలిపారు. ఇండ్లలో,కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మన జిల్లాలోని సింగరేణి, కే టి పి ఎస్, నవభారత్, ఐ టి సి , బి టి పి ఎస్ మరియు ఇతర ప్రభుత్వ మరియు ప్రైవేటు కంపెనీల యాజమాన్యాలు తమ ఉద్యోగుల నివాస కాలనీలలో, గేటెడ్ కమ్యూనిటీల లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. అనుమానాస్పద,కొత్త వ్యక్తుల కదలికలపై జిల్లా కమాండ్ కొంట్రోల్ నంబరు 8712682128 నకు గానీ, డయల్ 100 నకు గానీ ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

## తల్లాడలో రాయల రాము ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి జన్మదిన వేడుకలు..

- తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదాన శిబిరం ఏర్పాటు..
- హాజరైన మండల కాంగ్రెస్ నాయకులు..






**తల్లాడ ప్రతినిధి విజయ్ ఆగస్టు 11 సీ కే న్యూస్ :** సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలను సోమవారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు రాయల రాము ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాముతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు కె.వి, తుమ్మలపల్లి రమేష్, వేమిరెడ్డి కృష్ణారెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యువకులు ఉత్సాహంగా రక్తాన్ని దానం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము మాట్లాడుతూ తల సేమియా బాధితులు రక్తం లేక అనేక అవస్థలు పడుతున్నారని, ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని, సత్తుపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా అనిల్ చౌదరి, గణేశుల రవి, అయినాల నరసింహారావు, పొట్రు శరత్ బాబు,మూకర ప్రసాద్, బండి బాలసౌరి, పస్తం మద్దిరామయ్య, గుజ్జర్లపూడి చింటూ, తదితరులు పాల్గొన్నారు,

## కె హెచ్ ఆర్ ఫౌండేషన్ తరుపున మృతుడి కుంటుంబానికి ఆర్థిక సహాయం.



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ :** యాదాద్రి భువనగిరి:- జిల్లా ఆత్మకూరు (యం) మండలం పల్లెపహాడ్ గ్రామంలో ఉదయం 1:10 గంటలకు గజ్జెల్లి హరిబాబు (31) అనారోగ్య కారణంగ మరణించడం జరిగింది వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీ కొప్పుల హరిదీప్ రెడ్డి గారి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో 20,000? రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ %ూ% గ్రామ శాఖ కాలే మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య, ఆలంశెట్టి పరశురాములు, మాజీ వార్డ్ మెంబర్స్ వడ్డబోయిన సుధాకర్ గజ్జెల్లి పరుశురాములు, టిఆర్ఎస్వి మండల సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, ఆకుల వెంకయ్య, లక్కర్స్ సత్యనారాయణ, సుంకరి అంజయ్య , కొత్తపెల్లి యాదగిరి, గజ్జెల్లి నరసయ్య,గజ్జెల్లి యాదగిరి,గజ్జెల్లి జానీ, జంపాల మచ్చగిరి కొత్తపెల్లి సత్తయ్య, ఆలంశెట్టి యాదగిరి, అల్లం శెట్టి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా బ్లడ్ డొనేట్ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా అనిల్




**ఆగష్టు 11 తల్లాడ ప్రతినిధి విజయ్:** సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమై దయానంద్ పుట్టినరోజు సందర్భంగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు అడపా అనిల్ చౌదరి సోమవారం తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి బ్లడ్ డొనేషన్ చేశారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ సత్తుపల్లి ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు.. రాబోవు రోజుల్లో కూడా సత్తుపల్లి అభివృద్ధిలో తనదైన మార్క్ చూపించాలని అని ఈ సందర్భంగా అనిల్ అన్నారు. సత్తుపల్లి అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న ఎమ్మెల్యే రాఘమయి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా తల్లాడ లో హెల్త్ క్యాంపు నిర్వహించిన రాయల రాము ని అభినందించారు. ఈ కార్యక్రమం లో మండలం నాయకులు రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, వరి కొల్లి వంశీ, వరాల అజయ్ తదితరులు పాల్గొన్నారు

# రేసింగ్‌ఏహెడ్ ఆధ్వర్యంలో ఘనంగా క్రీడా పోటీలు

- మొత్తం 8 క్రీడలు,28 విభాగాలలో %జూశీఅశ్రీబ
- స్పోర్ట్స్ ఈవెంట్ మేనేజర్ రాజేంద్రప్రసాద్ ప్రకటన



**హైదరాబాద్ రిపోర్టర్ సీ కే న్యూస్ :** సనత్ నగర్ కన్స్యూటిట్యూనీ లోధా కాసా పారడైసో గేటెడ్ కమ్యూనిటీలో రేజింగ్ హెడ్ కంపెనీ ఆధ్వర్యంలో ఘనంగా స్పోర్ట్స్ ఫెస్ట్ జరిగింది. ఈ క్రీడా పోటీలు అండర్ 12 నుండి 60 ప్లస్ సీనియర్ సిటిజన్స్ క్యాటగిరి వరకు మొత్తం 28 విభాగాలు, 8 క్రీడలను నిర్వహించామని తెలిపారు. విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమం ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం రోజున జరుగుతుంది అని తెలియజేశారు.కాసా పారడైసో టోర్నమెంట్ విజేతల జాబితా

కారమ్ ఓపెన్ (18-45)విజేత: నిర్మల (ఈడెన్బి308)సీనియర్ (45ం)విజేత: ఆర్. అన్నపూర్ణ (యుటోపియా - ఏ 703)

రన్నర్-అప్: సీతా ప్రసాద్ (ఈడెన్ - ఏ 412)రెండవ రన్నర్-అప్: ఎన్.వి.రత్నం (అథేనా - బి 404)యూ -12 బాలురువిజేత: మంజునాథ్ (అథేనా - ఏ403)రన్నర్-అప్: కృష్ణ సకేత్ (యుటోపియా - బి 306)రెండవ రన్నర్-అప్: సచిట్ పాంజా (అథేనా - బి 114)యూ-15బాలురు.విజేత: సుదర్శన్ సోవరి (అథెనా - ఏ 303) రన్నర్-అప్: సౌర్య.ఎస్ (ఈడెన్ - సి 212)

యూ -14 క్యారమ్స్

విజేత: రిత్వికాగుబ.పురుషుల సీనియర్ సింగిల్స్ (40ం)విజేత: ఉమేష్ వేద్ (యుటోపియా - ఏ 705)

రన్నర్-అప్: సి.కె. జైన్ (యుటోపియా-బి402)రెండవ రన్నర్-అప్: ఆర్. నాగేశ్వరెవో (అథేనా - ఏ 201)పురుషుల డబుల్స్ సీనియర్ (40ం)విజేతలు: ఉమేష్ వేద్ (యుటోపియా - ఏ 705), ఆర్. నాగేశ్వరెవో (అథేనా -ఏ201)రన్నర్-అప్స్: పి.ఎస్. ర్వో (అథేనా - బి 310), శాంతిలాల్ భంసాలీ (ఈడెన్ - సి 101)యూ -12 బాలల డబుల్స్ విజేతలు: సకేత్(యుటోపియా - బి 306), దిపేష్ (ఈడెన్ - ఏ 210)యూ -15 బాలుల డబుల్స్విజేతలు: మురళినాథ్ (అథేనా %-% ఏ 303), అశ్రిత్ (అథెనా-బి203)టెన్నికాయిట్

స్త్రీలువిజేత: నర్మల (ఈడెన్ - బి 308)రన్నర్-అప్: ఏ.సుకన్య (యుటోపియా - సి 203)యూ -15 విజేత: కె. లాస్య (యుటోపియా - సి 602)చెస్ పురుషుల సీనియర్ (40ం)విజేత: రవికుమార్ (ఈడెన్ - బి 515) రన్నర్-అప్: ఉమేష్ వేద్ (యుటోపియా - ఏ 705)

స్త్రీల సీనియర్ (40ం)

విజేత: కె. స్వరూపరాణి (ఈడెన్ - బి 515)యూ -15 బాలురువిజేత: రాంచరణ్ (ఈడెన్ - బి401)రన్నర్-అప్: లక్ష్ (యుటోపియా %-% ఏ 206)

యూ -12 బాలురువిజేత: రోహిత్(అథేనా-ఏ309)రన్నర్-అప్: రియాన్ష్ (ఈడెన్ - ఏ 604)రెండవ రన్నర్-అప్: శ్రీమాన్ సిద్ధార్థ (ఈడెన్ %-% ఏ 312)యూ-14అమ్మాయిలువిజేత: ఆర్.ఎన్. విలాసిని (ఈడెన్ - ఏ 702)రన్నర్-అప్: కె. ప్రశాసిని (ఈడెన్ - బి 515)టేబుల్ టెన్నిస్ పురుషుల సింగిల్స్ 45ం ఓపెన్

విజేత: ఎం. శ్రీనివాస్ రడ్డి (ఈడెన్ - ఏ 303)పురుషుల సింగిల్స్ 60ంవిజేత: ఉమేష్ వేద్(యుటోపియా %-% ఏ 705)

రన్నర్-అప్: శాంతిలాల్ భంసాలీ (ఈడెన్ %-% సి 101)స్త్రీల సీనియర్ (40ం)విజేత: పీరి (యుటోపియా %-% డి 502)యూ -12 బాలులు (సింగిల్స్)విజేత: కృష్ణ సకేత్ (యుటోపియా %-% బి 306)

రన్నర్-అప్: మనన్ సింగ్ (అథేనా %-% బి 406)రెండవ రన్నర్-అప్: రోహిత్ (అథేనా %-% ఏ 309)యూ -14 బాలులు (సింగిల్స్)విజేత: తానిష్ పున్యార్థి (అథేనా %-% ఏ 307)

రన్నర్-అప్: అశ్రిత్ (అథేనా %-% బి 203)రెండవ రన్నర్-అప్: జెమిని సాయి చరణ్ (యుటోపియా %-% సి 503) యూ -12 బాలల డబుల్స్

విజేతలు: సకేత్(యుటోపియా %-% బి 306), దర్ష్ (ఈడెన్ %-% బి 614)రన్నర్-అప్స్: కారుణ్య (ఈడెన్ %-% ఏ 715), మనన్ (అథేనా %-% బి 406)యూ -14 బాలల డబుల్స్ విజేతలు: అశ్రిత్ (అథేనా %-% బి 203), తానిష్ (అథేనా %-% ఏ 307)పురుషుల డబుల్స్ ఓపెన్ విజేతలు: సురేంద్ర గుప్త %ూ% ముఖుల్ రన్నర్-అప్: అన్కిత్ అగర్వాల్ %ూ% సాగర్ బాస్కెట్‌బాల్ సబ్-జూనియర్ (యూ -12)విజేత: లోధా డ్రాగన్ రన్నర్-అప్: లోధా ఈగిల్స్ రెండవ రన్నర్-అప్: లోధా రాకర్స్ జూనియర్ (యూ - 14)విజేత: డంకర్స్ ఆఫ్ లోధారన్నర్-అప్: ఫియర్డ్ వారియర్ రెండవ రన్నర్-అప్: లెజెండరీ.డిఫెండర్స్ .యూ-19విజేత:ఇల్యూమినేట్ రన్నర్-అప్: క్లౌడ్స్ రెండవ రన్నర్-అప్: లోధా లేకర్స్ క్రికెట్ బాలురు విజేత: లోధా లెజెండ్స్ రన్నర్-అప్: లోధా రైజర్స్ ఈ విధమైన క్రీడలునిర్వహించడం వల్ల కమ్యూనిటీ నివాసుల మధ్య సంబంధాలు బలపడతాయి కలిసిమెలిసి ఆనందాన్ని పంచుకోవడానికి క్రీడలు మంచి వేదికగా ఉపయోగపడతాయి.

## అన్నారుగూడెం ఎస్సీ కాలనీ సమస్యలను వినతి పత్రంలో కలెక్టర్ కి సమర్పించిన భాజపా నాయకులు ఆపతి వెంకట రామారావు





**ఆగష్టు 11 తల్లాడ ప్రతినిధి విజయ్:** అన్నారు గూడెం గ్రామంలోని ఎస్సీ కాలనీవాసులు ఎన్ఎస్పీ కాలువకు ఇరువైపులా ఉన్నటువంటి కాలనీలో వారు పలు ఇబ్బందులకు గురవుతున్నారు ఈ కాలనీవాసుల మధ్యలో ఎన్ఎస్పి సిరిపురం మేజర్ ప్రవహిస్తూ ఉన్నందున ఆ కాలువలో నీరు అంతా కూడా కాలనీవాసుల ఇండ్లలోకి చేరుతుంది మురుగునీటి సౌకర్యం ఏమాత్రం కూడా లేదు ఏ చిన్న వర్షం కురిసిన కూడా కాలనీ వాసుల ఇండ్లన్నీ జలమయం అవుతున్నాయి నీరు నిలువట వలన కాలనీవాసులు పలు రకాల రోగాలతో బాధపడుతూ ఇబ్బందులకు గురవుతున్నారు ఈ విషయాన్ని భాజాపా జిల్లా నాయకులు ఆ పతి వెంకట రామారావు సోమవారం కాలనీలో పర్యటించి పర్యవేక్షించి కాలనీ ప్రజల సమక్షంలో అందరి సంతకాలు సేకరించి కాలనీ సమస్యను ఖమ్మంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రంలో సమర్పించినారు

ఈ వినతిలో గ్రామం మధ్యలో ప్రవహిస్తున్న ఎన్ఎస్పీ కాలువకు ఇరువైపులా సిమెంట్ లైనింగ్ చేసి నీటిని బయటకు రాకుండా చేసి ప్రమాదాలు జరగకుండా కాలువ కట్టకు ఇరువైపుల ఫెన్సింగ్ వేసి మరల ఎస్సీ కాలనీవాసులకు డ్రైనేజీ సౌకర్యము కల్పించి ఎస్సీ కాలనీలో ఆగుతున్న మురుగునీరుని ప్రత్యేక (డ్రాయిన్) మురికి కాలువలు వేసి ఎస్సీ కాలనీవాసులను ఆదుకోవాలని వినతి పత్రంలో జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కిసింది, ప్రసాదు,కృష్ణ, బాబు, వీరభద్రం, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## జిహెచ్ఎంసి కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన: జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..

**ఎల్బీనగర్, సీ కే న్యూస్ :** ఎల్బీనగర్ నియోజకవ ర్గం బి.ఎన్ రెడ్డి నగర్ డివిజన్ సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని సోమవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వీ కర్ణన్ కి బి.ఎన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... డివిజన్లలో నూతనంగా ఏర్పడిన కాలనీలకు మౌలిక సదుపాయాలు, కాలనీలలో నూతన రోడ్లు, పార్కుల స్థలాలకు ప్రహరి గోడలు, సంక్షేమ సంఘం భవనాలకు మరియు డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ కమీషనర్ ని కోరడం జరిగింది. సాహనుకూలంగా స్పందించిన కమిషనర్ డివిజన్ అభివృద్ధికి అతి త్వరలోనే ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# విద్యార్థులు సెల్ పైన కాకుండా చదువు పైన దృష్టి పెట్టండి



**సత్తుపల్లి బాలికల హైస్కూల్లో విద్యార్థుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి**

**ఆగష్టు 11 సత్తుపల్లి ప్రతినిధి**

**మట్టా రాగమయి కామెంట్స్**

- విద్యార్థుల మధ్య పుట్టినరోజు జరుపుకోవటం ఆనందంగా ఉంది
- దేవుడు నాకు ఇచ్చిన అదృష్టంగా భావిస్తున్నా
- స్టేజ్ పై ఉన్న మేమందరం గవర్నమెంట్ స్కూల్ లో చదివి ఈ స్థితికి వచ్చాము.
- డాక్టర్ అవటానికి 3 మైళ్ళు క్యారేజీలు కట్టుకొని గవర్నమెంట్ స్కూల్ కి నడిచి వెళ్ళాం
- తల్లి దండ్రుల మాటలు విన్నాం పైకి వచ్చాం
- మంచిదాన్ని మనమే ఆలోచించాలి
- మీరు ఇంకా చిన్న పిల్లలు కారు మాకంటే ఎక్కువ ఆలోచిస్తున్నారు మీరు టెక్నాలజీ వినియోగించటం అప్డేట్ లో ఉన్నారు
- చెడు చేసే వాటి జోలికి పోకుండా కంట్రోల్ చేసుకుని ముందుకు వెళితే సక్సెస్
- చదువుపై దృష్టి పెట్టి మీరు కృషి చేస్తే భవిష్యత్తులో పైకి వస్తారు
- పిల్లలు 10 వ తరగతి చదివించి పెళ్లి చేద్దాం అనుకునే రోజుల్లో నా తల్లిదండ్రులు నన్ను చదివించారు
- నన్ను డాక్టర్ని చేశారు అందుకే నా తల్లిదండ్రులకు థాంక్స్ మీ అందరి సమక్షంలో చెప్తున్నాను




- మా అత్త మట్టా ఆరోగ్యం మహిళలు, విద్యార్థినుల కు బాసటగా నిలిచి వారికోసం పోరాటం చేశారు
- 55 సంవత్సరాల వయసులో డిగ్రీ చదివి డాక్టరేట్ కూడా చేశారు
- సెల్ ఫోన్ పై కాకుండా చదువుపై దృష్టి పెట్టండి
- పిల్లల్లో వచ్చే మార్పులు టీచర్స్,తల్లి తండ్రులు గమనించాలి చెడు అలవాట్లకు గురి అవకుండా నిఘా పెట్టాలి
- సమాజం మారింది ఆడ పిల్లలు చాలా జాగ్రత్తగా ఉండాలి
- సిటీ నుండి ఇక్కడకు కు కూడా విష సంస్కృతి వచ్చేసింది
- చేతులు కాలిన తర్వాత మందు రాసుకుంటాం అనేలా ఉండవద్దు
- తల్లితండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి
- తమ విద్యార్థులు ఇంజనీర్లు డాక్టర్లు కలెక్టర్లు అవ్వాలని గురువులు చూస్తారు
- పిల్లలను కొట్టారని తిట్టారని గురువుల పై కోపడవద్దు
- తల్లి తండ్రులు నిజా నిజాలు తెలుసుకోండి
- స్కూల్ కి ఫ్రీ కరెంట్ ఇచ్చాము, స్లీపర్స్ ను కూడా నియమించారు
- హాస్టల్లో మెస్ ఛార్జీలు పెంచారు మెనూ మార్చారు
- యూనిఫామ్స్, బుక్స్, స్కూల్ ఓపెనింగ్ రోజే ఇచ్చాము
- ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నియోజక వర్గానికి మంజూరు చేశారు



- 200 కోట్లతో నిర్మించే స్కూల్ లో స్కూల్,కాలేజీ అన్నీ ఉంటాయి ఇంటర్నేషనల్స్ స్కూల్ లో ఏవిధంగా ఉంటుందో అలానే విద్యను అందిస్తాం
- 12000 టీచర్స్ పోస్టు ముఖ్యమంత్రి ఇచ్చారు
- ఇంటర్ తరువాత విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ అకాడమీ ఏర్పాటు చేశారు
- చదువుకోండి ఉన్నత స్థాయికి ఎదగండి
- సేవా కార్యక్రమాలు చేసేందుకు దేవుడు మాకు శక్తి ఇచ్చాడు
- రాజకీయంలో ఇంకా ఎక్కువ చేద్దాం అనుకుని పోటీ చేస్తే ప్రజలు ఆదరించారు.. అందుకే మా మహా యజ్ఞం లో సాగిపోతున్నాం
- విద్యార్థులకు అందుబాటులో ఉంటాము
- విద్యార్థులకు ఫ్రీ గా మా హాస్పిటల్లో ఫ్రీ గా చికిత్స చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి అన్నారు.



## ఎమ్మెల్యే రాగమయి జన్మదిన సందర్భంగా విద్యార్థులకు పెన్నులు నోట్ బుక్స్ పంపిణీ చేసిన యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వారాల అజయ్



**ఆగష్టు 11 తల్లాడ ప్రతినిధి విజయ్:**సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు%ద% టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలు తల్లాడ మండలం తెలగవరం గ్రామంలో తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి తెలగవరం గ్రామం లోని స్కూల్లో విద్యార్థుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచిపెట్టి విద్యార్థులకు. నోట్ బుక్స్. ప్యాడ్స్. పెన్నులు. పెన్సిల్లు. స్కేలు. తదితర సామాగ్రి విద్యార్థులకు అందించారు ఈ కార్యక్రమంలో తెలగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. మోత్కూరి శ్రీనివాసరావు. సిలువేరు నరసింహారావు. భూక్య కాళోజీ. బుజ్జిబాబు. ఏసుదాసు. మస్తాన్. నరసింహారావు. రామ్ కోటి మరియు తెలగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొనన్నారు

## గొల్లగూడెం లో ఘనంగా ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలు.



**ఆగష్టు 11 తల్లాడ ప్రతినిధి విజయ్:**తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం గొల్లగూడెం గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో సత్తుపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పరుస్తూ ప్రజల కష్టసుఖాలు పాలు పంచుకుంటూ నిరంతరం సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రజలకు అందడం గా ఉంటూఏ కష్టం వచ్చినా దగ్గర ఉండి చూసుకుంటూ ప్రజా సేవకై ఏకైక లక్ష్యంగా పనిచేస్తున్న మట్టా రాగమయి దయానంద్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సభను ఉద్దేశించి అన్నారు. గొల్లగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాపా సుధాకర్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గొల్లగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా అభిమానులు పాల్గొనన్నారు

## నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే



**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**ఉప్పల్ మార్కెట్ వద్ద గల జిల్లా పరిషత్ సెకండరీ హై స్కూల్ లో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ కార్యక్రమం నీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో మాత్రల పంపిణీ చేస్తామని, 1-19 సంవత్సరాలున్న వారంతా ఈ మాత్రలు వేసుకోవాలని సూచించారు. పేగుల్లో ఉండే నులిపురుగులను నివారించి, రక్తహీనతను. అధిగమించేందుకు, రోగనిరోధక శక్తి పెంచేందుకు ఇవి దోహదపడతాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ సి. ఉమా గౌరీ గారు, స్కూల్ హెడ్మాస్టర్ అశోక్ గారు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సత్యవతి, డి ఐ కౌషిక్ గారు, ఉప్పల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌశిల్యా గారు ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జ్వరం గుప్పెట్లో గ్రామాలు.

- " ఊరికి తెల్లారిన వైద్య శాఖకు ఇంకా నిద్రమత్తు పోలేదేమో.!"
- "అమ్మో జ్వరం ప్రాణాలు పోతున్నాయి సారు."
- "ప్రభుత్వ దవఖాన ముందు పడిగాపులు కాస్తున్న అనారోగ్య బాధితులు."
- "జిల్లా వ్యాప్తంగా భారీగా నమోదు అవుతున్న డెంగ్యూ, మలేరియా కేసులు.."
- "వీధులలో కానరాని ఆశా వర్కర్లు జడ."
- "సిండికేట్ తరహాలో మండల కేంద్రంలో మందుల అమ్మకాలు."
- "ప్రభుత్వ అశ్రద్దే ఆర్.ఎం.పీ.లకు అవకాశాలుగా మారాయి"
- "ఆ ప్రభుత్వంలో అలా..! ఈ ప్రభుత్వంలో ఇలానా..?"
- "జిల్లా ఆరోగ్య పెద్ద సారు, జర మా గోడు చూడు..!"




**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"**ములుగు జిల్లా వ్యాప్తంగా జ్వరం పేరు వింటేనే గ్రామ గ్రామాన హడలెత్తిపోతున్నారు. ప్రజలు.. జ్వరం వచ్చింది అని రోగి పసిగట్టే లోపలే డెంగ్యూ, టైఫాయిడ్ లోకి దూసుకెళ్తున్న జ్వరం, ఇటీవల వెంకటాపురం మండల కేంద్రంలోని కమ్మరిగూడెం గ్రామానికి చెందిన మహిళ జ్వరంతో మృత్యువాత పడటంతో ప్రజలంతా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త పరీక్ష కేంద్రాల ఎదుట బారులు కాస్తున్నారు.. ప్రభుత్వ ఆసుపత్రిలో తగిన సాంకేతిక మిషనరీ పరికరాలు లేకపోవడంతో సకాలంలో రక్త పరీక్షల టెస్టులు సిబ్బంది అందించలేకపోతున్నారు.. అసలే అనారోగ్య పరిస్థితి విషమించిన ప్రజలు గంటల తరబడి పడిగాపులు కాయలేక బయట రక్త పరీక్ష కేంద్రాలను ప్రజలు ఆశ్రయిస్తున్నారు.. దీన్నే ఆసరాగా తీసుకున్న మండలంలోని ప్రైవేటు రక్త పరీక్ష కేంద్రాలు రక్త పరీక్ష పేరుతో ప్రజల కష్టాన్ని రక్త పరీక్ష పేరుతో అధికంగా సొమ్ము చేసుకుంటున్నారు.. ఇప్పటికే ములుగు జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో డెంగ్యూ, టైఫాయిడ్,మలేరియా కేసులు భారీగా నమోదు అవుతున్నాయని మండల వైద్యశాఖ నిపుణులు పేర్కొంటున్నప్పటికీ, జిల్లా వ్యాప్తంగా ఆరోగ్యశాఖ తమకేమీ పట్టలేదన్నట్టుగా ప్రవర్తించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో జరాల సీజన్ రాకముందే ఆశా వర్కర్లతో ఇంటింటి ప్రత్యేక సర్వే నియమించి ఇంటి వద్దనే బాధితుడి ప్రస్తుత అనారోగ్య సమస్య గుర్తించి తగిన టెస్ట్ చేసి బాధితుడి పరిస్థితిని గుర్తించి తగిన జాగ్రత్తలు చెప్పేవారు... జ్వరం పేరుతో జిల్లా వ్యాప్తంగా భారీగా మృత్యువాత పడుతున్న, ప్రస్తుత ప్రభుత్వం మాత్రం వైద్య శాఖను ఇంకా వేగవంతం చేయకపోవడంపై ప్రతిపక్షాలే కాక ప్రజలు కూడా విమర్శ జల్లులు కురిపిస్తున్న పరిస్థితులు గ్రామ గ్రామాన వెలుగు చూస్తున్నాయి.. ఇకనైనా జిల్లా వైద్య శాఖ యంత్రాంగం మొద్దు నిద్రను వీడి ప్రత్యేక వైద్య బృందంతో గ్రామ గ్రామాన పర్యటిస్తూ రక్త పరీక్షలు మరియు ప్రస్తుతం విజృంభిస్తున్న వైరస్ గూర్చి అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని ప్రజల కోరుకుంటున్నారు...

## బంజారాలు భక్తి శ్రద్దలతో జరుపుకునే వేడుక "తీజ్" - కొత్వాల.

- పాల్వంచ శేఖరంబంజర్ లో ఘనంగా తీజ్ వేడుకలు .
- ఎం.ఎల్.ఏ కూనంనేనితో కలిసి పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 11,**
పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శేఖరంబంజర్ లో ఆదివారం రాత్రి తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు మహిళలు వేరు వేరు అంశాలతో పూజలు చేశారు. చివరి రోజున భక్తి శ్రద్దలతో తీజ్ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో లికొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావుతో పాటు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అతిథిగా పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ బంజారాలు ఎంతో భక్తి శ్రద్దలతో తొమ్మిది రోజులు జరుపుకునే వేడుక తీజ్ అని అన్నారు. ఎంతో ఆనందోత్సాహాలతో మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఆనందంగా వేడుకలు జరుపుకుంటారని కొత్వాల అన్నారు.
ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బాలూ నాయక్, స్వరాజ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు ఎస్. ఏ జలీల్, వై. వెంకటేశ్వరరావు, శనగా రాంచందర్, సిపిఐ అడుసుమల్లి సాయి బాబు, చెరుకూరి శేఖర్లి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య అధికారుల నియామక జాబితాపై అభ్యంతరాలుంటే ఆగస్టు 14 లోగా తెలపాలి ....

జిల్లా ఆస్పత్రుల ప్రధాన కార్యాలయం సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు - 11:**తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఖమ్మం జిల్లా పరిధిలోని ఆస్పత్రులలో వైద్యాధికారుల పోస్టులకు నిర్వహించిన ఇంటర్వ్యూ కు సంబంధించిన ఒప్పంద ఉద్యోగ నియామక ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ పై అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 14 లోగా తెలపాలని జిల్లా ఆస్పత్రుల ప్రధాన కార్యాలయం సూపరింటెండెంట్ డాక్టర్ కే. రాజశేఖర్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ నెల 6న తెలంగాణ వైద్య విధాన పరిషత్, ఖమ్మం జిల్లా పరిధిలోని ఆసుపత్రులలో గైనకాలజీ, అనస్థీషియా, ఆఫ్తాల్మాలజీ, ఇఎన్టి, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ పోస్టులకు కాంటాక్ట్ పద్ధతిన నియమించుటకు వాక్-ఇన్-ఇంటర్వ్యూ నిర్వహించినట్లు తెలిపారు. అట్టి పోస్టుల ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ ను %ష్ట్రజాం://న్ష్మ్ఘఎఘ్వ్. వశ్రీఖఅష్ఘుఖ్జు. స్త్ర శీఇ. అఅ% వెబ్సైట్ నందు ప్రదర్శించడం జరిగిందని, అట్టి జాబితాపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే కలెక్టరేట్ మొదటి అంతస్తులోని ఎఫ్ 2 నెంబర్ లో గల జిల్లా సూపరింటెండెంట్ జిల్లా ఆస్పత్రుల ప్రధాన కార్యాలయంలో సమర్పించాలని డాక్టర్ కే రాజశేఖర్ గౌడ్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఉద్యోగార్థులు, ఉద్యోగదారుల మధ్య వారధిగా డీ.ఈ.ఈ.టీ ... అదనపు కలెక్టర్ లు




- డీ.ఈ.ఈ.టి. పై యువతకు అవగాహన కల్పించాలి
- నూతన రోడ్డు నిర్మాణ సమయంలో మిషన్ భగీరథ పైప్ లైన్ దెబ్బతినకుండా జాగ్రత్తలు
- డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణపై జిల్లా అధికారులకు వివరించిన అదనపు కలెక్టర్లు

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు -11:**ఉద్యోగార్థులు, ఉద్యోగదారుల మధ్య వారధిగా డీ.ఈ.ఈ.టీ పని చేస్తుందని అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి లు అన్నారు.
కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణపై సంబంధిత అధికారులకు వివరించి తమ శాఖ ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.
డీ.ఈ.ఈ.టి ప్లాట్ ఫార్మ్ , యాప్ పని తీరు పై సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.
అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ యాప్ ను నిరుద్యోగులు డౌన్ లోడ్ చేసుకుని తమ రెజ్యూమ్ అప్ లోడ్ చేస్తే, మార్కెట్ లో వారి నైపుణ్యాలకు అనుగుణంగా ఉన్న ఉపాధి అవకాశాలు లభిస్తాయని, పరిశ్రమలకు, నిరుద్యోగులకు వారధిగా డీ.ఈ.ఈ.టి పని చేస్తుందని అన్నారు.
డీ.ఈ.ఈ.టి. యాప్ ద్వారా ఇంటర్న్ షిప్, అప్రెంటిస్ షిప్ వివరాలు, నైపుణ్య శిక్షణ సంస్థ వివరాలను, జాబ్ మేళా వివరాలు సమాచారం రెగ్యులర్ గా అందిస్తుందని అన్నారు. డీ.ఈ.ఈ.టీ పోర్టల్ పై ప్రజలలో, యువతలో విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. జిల్లాలోని విద్యాసంస్థలతో సమన్వయం చేసుకుంటూ విద్యార్థులకు ఈ పోర్టల్ తెలిసేలా చూడాలని అన్నారు. అనంతరం డిఈఈటి గోడ పత్రికను ఆవిష్కరించారు.
రోడ్డు నిర్మాణ సమయంలో అధికారులు జాయింట్ సర్వే చేయాలి:
ఆర్ అండ్ బీ, ఎన్. హెచ్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు జిల్లాలో చేపట్టే రోడ్డు నిర్మాణ పనుల వల్ల మిషన్ భగీరథ పైప్ లైన్ లు దెబ్బ తినకుండా చూడాలని అన్నారు. నూతన రోడ్ల మంజూరు సమయంలో త్రాగునీటి పైప్ లైన్ తరలింపు పనులకు అంచనాలు రోడ్డు నిర్మాణ వ్యయంలో పెట్టాలని, దీనికి సంబంధించి ఇంజనీరింగ్ అధికారులు జాయింట్ గా తనిఖీ నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు.
ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకిస్తున్న స్కాలర్ షిప్ ల వివరాలేంటి..?

**ఎంపిక ప్రక్రియ, గత మూడేళ్లలో ఫెలోషిప్ ద్వారా ప్రయోజనం పొందిన విద్యార్థుల సంఖ్య ఎంత..?**

**లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

**సి కె న్యూస్ ప్రతినిధి:**ఢిల్లీ: విదేశాల్లో, అంతర్జాతీయ విద్యాసంస్థల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్న మన దేశ విద్యార్థులకు స్కాలర్ షిప్, ఫెలోషిప్ అందించే కార్యక్రమాల వివరాలు తెలపాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా.. సోమవారం ఈ అంశంపై మాట్లాడుతూ.. విద్యార్థుల ఎంపిక ప్రక్రియ, గత మూడేళ్లలో స్కాలర్ షిప్ పొందిన వారి సంఖ్య గురించి అడిగారు. దీనికి కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి డాక్టర్ సుఖాంత మజుందార్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు.
సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ( ఎం ఎస్ జే ఈ), గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ( ఎంటీఏ), అనుసంధన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ( ఏఎన్ఆర్ఎఫ్), డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ మరియు టెక్నాలజీ( డీఎస్ టీ).. ఆధ్వర్యంలో విదేశాల్లోని భారతీయ విద్యార్థుల ఉన్నత విద్య కోసం స్కాలర్ షిప్ రూపంలో ఆర్థిక సహాయం అందిస్తుందని కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి తెలిపారు. ఆయా మంత్రిత్వ శాఖల ద్వారా.. 2022- 2025 వరకు 291 మంది ఎస్సీ విద్యార్థులకు రూ. 181కోట్లు, 167 మంది ఎస్టీ విద్యార్థులకు రూ. 17 కోట్లు, డాక్టోరల్ ఫెలోషిప్ కోసం 69 మందికి రూ. 16.11కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. విదేశీ విద్యాసంస్థలు, మన విద్యార్థుల అభ్యర్థనల మేరకు.. అన్ని రాష్ట్రాలవారీగా అర్హులైన వారి ఎంపికను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆన్ లైన్ లో..
https://www.nosmsje.gov.in/nosmsje/
https://overseas.tribal.gov.in/
https://dst.gov.in/anusandhan-national-research-foundation-anrf లింక్ ల ద్వారా.. సమగ్ర వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.
లి వార్తాపత్రికలు, ఇతర మాధ్యమాల ద్వారా.. ఈ స్కాలర్ షిప్ వివరాలను వ్యాప్తిలోకి తెస్తున్నట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. విభాగాల వారీగా..ఈ కింది లింకుల ద్వారా ఆన్ లైన్ లో వివరాలు తెలుసుకోవచ్చని వివరించారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఆగస్టు 14 నుంచి 17 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం
- ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు 11:**ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.
సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.
జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాకు సంబంధించి 292 సి.ఎం. ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటితో పాటు జిల్లా ప్రజావాణిలో పెండింగ్ ఉన్న వాటిని కూడా త్వరితగతిన డిస్పోజ్ చేయాలని అన్నారు. ప్రజా ప్రతినిదులు వివిధ అంశాలపై అందించిన 46 దరఖాస్తులు పరిశీలించి 3 రోజులలో క్లియర్ చేయాలని అన్నారు. ప్రజాప్రతినిధుల దరఖాస్తు పరిష్కారం మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలు తెలుపుతూ లేఖ రాయాలని కలెక్టర్ తెలిపారు.
వార్తా పత్రికలో ప్రచురితమయ్యే 75 ప్రభుత్వ వ్యతిరేక వార్తలకు సంబంధించి సంబంధిత శాఖ అధికారులు ఫాలో అప్ చేస్తూ రిపోర్ట్ వారం రోజులలో అందించాలని అన్నారు. ఆగస్టు 14 నుంచి 17 వరకు విస్తారంగా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ సూచనలను జారీ చేసినందున అధికారులు అప్రమత్తంగా హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని అన్నారు.
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ఆగస్టు 12 సాయంత్రం లోపు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగుల జాబితా పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందని, దీనికి సంబంధించి అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.
వైరా మున్సిపాలిటీ ఎస్సీ కాలనీకు చెందిన డి.రాంబాబు ఇంటి నెంబర్ కోసం దరఖాస్తు చేసుకున్నానని, తమకు ఇంటి నెంబర్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వైరా మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.
మధిర లేడిస్ హస్టల్ నందు నివాసం ఉంటున్న డి. వెంకటమ్మ తన భర్త కలెక్టర్ కార్యాలయంలో స్వీపర్ గా పని చేసేవారని, 2023 సంవత్సరంలో మరణించారని, తన భర్త రికార్డులు పరిశీలించి స్వీపర్ గా పని చేసినట్లు ధృవీకరణ పత్రం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఏఓ కు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.
కొణిజెర్ల మండలం పల్లిపాడు గ్రామంలోని హైస్కూల్ నందు స్వీపర్ గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు తనను ఎటువంటి కారణం లేకుండా ఉద్యోగం నుంచి తొలగించారని తనకు మళ్ళీ స్వీపర్ గా అవకాశం ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.
సింగరేణి మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన గుగులోత్ మాంగ్య తమ సర్వే నెంబర్ 189/2/1 లో ఉన్న వ్యవసాయ భూమి తన పేరు మీద పట్టా చేయలేదని, తన పేరు మీద పట్టా జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.
చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన విజయలక్ష్మి తనకు చిన్న వయస్సులో పోలియో రావడం వలన వంద శాతం శారీరక వైకల్యం ఉందని, తనకు సొంత ఇళ్ళు లేదని, 70 గజాల భూమి ఉందని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింతకాని ఎంపిడిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.
రఘునాథపాలెం మండలం పువ్వాడనగర్ కు చెందిన షేక్ బీబమ్మ, కట్ట మోహన్ దుర్గా, నల్ల నీలవేణి తమ గ్రామంలో 129 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని, 126 మంజూరు పత్రాలు పంపిణీ చేశారని, తమ 3 పేర్లు జాబితాలో ఉన్నప్పటికీ ఇప్పటి వరకు మంజూరు పత్రాలు అందించలేదని, తమకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందించాలని కోరగా ఎంపిడిఓ కు రాస్తూ నిబంధన ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.
ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, డిఆర్డిఓ ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# అల్బెండజోల్ మాత్రలు తీసుకొని నులి పురుగుల నుండి రక్షణ పొందాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 3458 విద్యాసంస్థలలో 1-19 సంవత్సరాల పిల్లలందరికి మందులు పంపిణీ
- ఆగస్టు 18న మరోమారు మాత్రల పంపిణీ నిర్వహణ
- నులిపురుగుల నివారణ అల్బెండజోల్ మందుల పంపిణీ ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు-11**
చిన్నారుల్లో శారీరక, మానసిక ఎదుగుదలను నిరోధించే నులి పురుగులను అల్బెండజోల్ మాత్రల ద్వారా పూర్తిస్థాయిలో నిర్మూలిస్తే పిల్లలకు రక్షణతో ఆరోగ్యం బాగుంటుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.
జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం ఎన్ఎస్పీ క్యాంప్ రోడ్ లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్యా, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను స్వయంగా అందించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలోని 1 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న 3,11,317 మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మందులు అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. నులిపురుగుల నివారణ పంపిణీ కోసం జిల్లాలో మొత్తం 3458 విద్యాసంస్థలలో ఏర్పాట్లు చేశామన్నారు.
పిల్లలందరూ అల్బెండజోల్ మాత్రలు తీసుకొని నులిపురుగుల బారి నుండి రక్షణ పొంది, ఎనిమియా తదితర జబ్బులు రాకుండా మానసిక, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటూ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని అన్నారు. వ్యక్తిగత పారిశుద్ధ్యం పట్ల జాగ్రత్త వహించాలని, అంటు వ్యాధులను నివారిస్తూ ఆర్యోగంగా ఉండాలని సూచించారు.
జిల్లాలోని అన్ని సామాజిక, ప్రాథమిక ఆరోగ్య వైద్యశాలలు, అంగన్ వాడి కేంద్రాలలో, ప్రభుత్వ , ప్రభుత్వేతర పాఠశాలలో, జూనియర్ కళాశాలలో, సాంకేతిక కళాశాలలో మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. నేడు నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోని విద్యార్థులకు ఆగస్టు 18న మరోమారు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.
విద్యార్థులు వారి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, చిన్న వయసు నుంచే మంచి అలవాట్లు అలవర్చుకోవాలని, ఆరోగ్యవంతమైన నడవడికతో మంచిగా చదువుకోవాలని తెలిపారు.
నులిపురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో అందరు సద్వినియోగం చేసుకోవాలని , తప్పనిసరిగా 19 సంవత్సరాలలోపు వయస్సు కల్గిన ప్రతి ఒక్కరు నివారణ మందులు వేసుకోవాలని అన్నారు.
జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం ను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని, పెద్ద వాళ్ల కంటే పిల్లల ఆరోగ్యంపై నులి పురుగుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని, పిల్లలకు అందే పోషకాలను ఇవి తీసుకోవడం ద్వారా వారిలో ఎదుగుదల లోపం కనిపించడంతో పాటు ఇతర సమస్యలకు కారణమవుతాయని అన్నారు. పిల్లల్లో నులి పురుగులు ఉంటే ఆరోగ్య సమస్యలతో పాటు ఎదుగుదల లోపిస్తుందని, రక్తహీనత, పోషకాల లోపంతో చిన్నారులకు పౌష్టికాహారం అందించినా ఉపయోగం ఉండదని, 1నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఒక మాత్ర చొప్పున వేసుకొని పూర్తిగా నమలమని కలెక్టర్ వివరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. కళావతిబాయి, ఉపాధ్యాయులు, వైద్యాధికారులు, అధికారులు తదితరులు ఉన్నారు.

# పోలేపల్లిలోని రాజీవ్ స్వగృహ టౌన్ షీప్ వేలానికి ప్రభుత్వం నిర్ణయం...



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సెప్టెంబర్ 6వ తారీఖు వరకు బహిరంగవేలం టెంటర్ దాఖాలుకు అవకాశం
- సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వ ఉద్యోగులు టెండర్ లో పాల్గొనేందుకు ప్రత్యేక ఆసక్తి
- రాజీవ్ స్వగృహ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి, వేలం ఫ్రీ బిడ్ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు-11:**గృహ నిర్మాణ శాఖ ప్రతిపాదనల మేరకు పోలేపల్లిలోని రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పూర్తి అయిన, నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు బహిరంగ వేలం నిర్వహించేందుకు ప్రణాళికలు చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.
ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి లోని రాజీవ్ స్వగృహ భవన సముదాయాన్ని సోమవారం స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎస్ఇ భాస్కర్ రెడ్డి, ఇఇ నరేందర్ రెడ్డి, జిల్లా టిఎన్జీవోస్ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, బిల్డర్స్ తో కలిసి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నిర్మాణంలో ఉన్న ఎనిమిది బ్లాక్ లు తిరుగుతూ ఇళ్లను పరిశీలించారు.

అనతరం కలెక్టర్ రాజీవ్ స్వగృహ టౌన్ షీఫ్ బహిరంగ వేలానికి సంబంధించి జిల్లా ప్రముఖ కంపెనీల ప్రతినిధులు, బిల్డర్స్ తో ఫ్రీబిడ్ ముందస్తూ అవగాహన సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుద్దీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఖమ్మంలోని రాజీవ్ స్వగృహకల్ప అనేది సొంత ఇంటి కలను నెరవేర్చడానికి ఉద్దేశించి రూపొందించబడిన గృహనిర్మాణ సముదాయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు రాజీవ్ స్వగృహ మంచి సదావకాశమన్నారు. పోలేపల్లి రెవెన్యూ పరిధిలోని మున్నేరు ఒడ్డున బహుళ అంతస్తుల భవనాలలో ఎనిమిది బ్లాకులు, తొమ్మిది ఫ్లోర్లు, ఒక్కో ఫ్లోర్‌కు 8 ఫ్లాట్లు ఉన్నాయన్నారు. మొత్తం మీద 576 ఫ్లాట్లు ఉన్నట్లు తెలిపారు. నిర్మాణ పనులు దాదాపు పూర్తి అయ్యాయని, ఇంటీరియల్ డెకరేషన్ పనులు మిగిలి ఉన్నాయని తెలిపారు.
అసంపూర్తిగా ఉన్న రాజీవ్ స్వగృహ ప్రాజెక్టును మొత్తంగా ప్రాజెక్టుగా అందుబాటులో ఉన్న బహిరంగ భూమిని మినహాయించి ఉన్న చోట ఉన్న విధంగానే ప్రాతిపదికన విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఇఎండీ చెల్లించడానికి సిద్ధంగా ఉన్న సంఘాలు, బిల్డర్లు, డెవలపర్లు సహా వ్యక్తులు ఎవరైన సెప్టెంబర్ 6వ తేదీ వరకు బహిరంగవేలంలో టెండర్ దాఖలు చేయవచ్చని అన్నారు.
ఉద్యోగస్తులకి ఈగేటెడ్ కమ్యూనిటీని అందుబాటులోకి తీసుకురావడానికి ఉద్యోగ సంఘాలు చేస్తున్న కృషిని ప్రత్యేకంగా గుర్తుచేస్తూ కలెక్టర్ అభినందించారు. త్వరలో మున్నేరు రిటైనింగ్ వాల్ పూర్తి చేస్తామని, తద్వారా ఖమ్మం నగరానికి పడమర భాగంలో ఉన్న ఏదులాపురం మున్సిపాలిటి అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని, హైవే రోడ్డు మార్గాలు వస్తున్నాయని ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ భవన సముదాయంనకు 60 ఫీట్ల రోడ్డు మంజూరు అయిందని పనులు వేగంగా పనులు జరుగుతాయని అన్నారు. సంఘం తరపున ఉద్యోగులు ఈ సముదాయాన్ని ఫ్లాట్లుగా కొనేందుకు సిద్ధపడ్డ ప్రభుత్వ ఉద్యోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గేటెడ్ కమ్యూనిటీ నమూనా రూపొందించిన బ్రోచర్ ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ శాఖ అధికారి భూక్యా శ్రీనివాస్, అధికారులు తదితరులు ఉన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రత , పరిసరాల పరిశుభ్రతతో చాలా వ్యాధులను దూరం చేయవచ్చు

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ( వెంకటేష్ )ఆగస్టు 11,**
సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ నేతృత్వంలోని వైద్య సిబ్బంది టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పిల్లలకు నులిపురుగుల నివారణ కొరకు ఆల్బెండజోల్ అనే మాత్రను పిల్లలకు నోటి ద్వారా మింగించడం జరిగింది ఈ సందర్భంగా పిల్లలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరూ పాటించినట్లయితే చాలా వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని కాబట్టి పిల్లలందరూ స్కూల్ పరిసరాలు మరియు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా పిల్లల పొట్టలో నులిపురుగులు ఉండడంవల్ల రక్తహీనత వయసుకు తగ్గ ఎదుగుదల లేకపోవడం మగత అలసట తరచూ వ్యాధుల బారిన పడటం తద్వారా చదువుల్లో ఆటల్లో వెనుకబడిపోవడం వంటి లక్షణాలు ఉంటాయి కాబట్టి తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న నులి పురుగుల నివారణ టాబ్లెట్లను సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలు అందరూ తప్పనిసరిగా మింగాలని ఈ సందర్భంగా పిల్లలకు మరియు పిల్లల తల్లిదండ్రులకు సూచించారు అదేవిధంగా నులి పురుగుల నివారణకు తినేటప్పుడు త్రాగేటప్పుడు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులు పరిశుభ్రం చేసుకోవాలని ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని ఉపయోగించుకోవాలని పండ్లు కూరగాయలు పరిశుభ్రంగా కడిగిన తర్వాత మాత్రమే ఉపయోగించుకోవాలని పిల్లలకు ఆరోగ్య విద్యా బోధన చేశారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కందుల దినేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు మరియు ఉపాధ్యాయులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి ఆరోగ్య విస్తరణ అధికారి దేవా సూపర్వైజర్ గుజ్జ విజయ, నాగు బండి వెంకటేశ్వర్లు, కోరం సురేందర్, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీ లాల్ నాయక్ పెద్దలు రెడ్యానాయక్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

ప్రజావాణి కి 40 దరఖాస్తులు



**సంగారెడ్డి జిల్లా, బ్యూరో చీఫ్, ఆగస్టు 11, సీకే న్యూస్** ప్రజా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఈరోజు మొత్తం 40 దరఖాస్తులు అందాయని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. అందిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ... ప్రజావాణి లో అందిన ప్రతీ దరఖాస్తుపై రికార్డు నిర్వహణ చేపట్టి , ప్రతి ఫిర్యాదు పరిష్కారం అయ్యేవరకు ఫాలోఅప్ అని తెలిపారు. ప్రజల సమస్యలను వినడమే కాకుండా వాటి పరిష్కారం కోసం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ అరాచకాలను ఖండిస్తూ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో..

ఎమ్మిగనూరు ఎమ్మెల్యేడాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి.

**ఎమ్మిగనూరు సీకే న్యూస్ ఆగస్టు 11,**పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నిక వేళ వైసీపీ అరాచకాలను ఖండిస్తూ మంత్రి సవితమ్మ నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఎమ్మిగనూరు ఎమ్మెల్యేడాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి. గత వైసీపీ ప్రభుత్వం మాదిరిగా తాము వ్యవహరిస్తే విపక్షాలు ప్రజల్లో ఓట్లడగడానికి వచ్చేవా అని మంత్రి సవితమ్మ సూటిగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహిస్తున్న ఉపఎన్నికను రాజకీయం చేసి లబ్ధిపొందాలని వైసీపీ నాయకులు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. బెంగళూరు నుంచి వైఎస్ జగన్ ఫోన్లు చేస్తూ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. గతంలో వివేకా హత్య కేసులో సాక్షి పత్రికలో నారాసుర రక్త చరిత్ర అంటూ తప్పుడు ప్రచారం చేసినవాళ్లే ఇప్పుడు సేవ్ డెమోక్రసీ అంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము కేవలం తమ ప్రభుత్వం ఏడాదిగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడుగుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. పులివెందులలో నిజమైన అభివృద్ధి చంద్రబాబు పాలనలోనే జరిగిందని వెల్లడించారు. జడ్పీటీసీ ఎన్నికలో ప్రజలు స్వచ్ఛందంగా ఓటేస్తే తమ ముసుగు తొలిగిపోతుందనే ఆందోళన జగన్‌లో కనిపిస్తోందని తెలిపారు.

# టోన్డ్ అందాలతో గుబులు పుట్టించిన మలైకా




తెల్లగా అందంగా కనిపిస్తున్న సోనమ్ కపూర్!

మలైకా అరోరా పరిచయం అవసరం లేదు. పవన్ కల్యాణ్ గబ్బర్ సింగ్ లో %-%కెవ్వు కేక%-% సాంగ్ తో అలరించిన ఈ బ్యూటీ ఐటమ్ భామగా బాలీవుడ్ లోను ఫేమస్. ముఖ్యంగా సల్మాన్ సోదరుడు అర్బాజ్ ఖాన్ నుంచి విడిపోయాక యువహీరో అర్జున్ కపూర్ తో ప్రేమాయణం సాగించిన మలైకా నిరంతరం వార్తల్లో నిలిచింది. ప్రస్తుతం అర్జున్ నుంచి బ్రేకప్ అయిన మలైకా ఒంటరిగా ఉంది. ఇటీవల పూర్తిగా తన కెరీర్ పైనే ఫోకస్ చేసింది.

కొద్దిరోజుల క్రితం కుమారుడు అర్హాన్ ఖాన్ తో కలిసి విదేశీ విహార యాత్ర నుంచి ఫోటోలు, వీడియోలను షేర్ చేసింది మలైకా. ఈ యాత్రలోను మలైకా ఎక్కడా తగ్గలేదు. వరుసగా బికినీ ఫోటోలను షేర్ చేసి ఆశ్చర్యపరిచింది. మలైకా బీచ్ షికార్లు ఎల్లపుడూ చర్చగా మారుతున్నాయి.

తాజాగా ముంబైలో గౌరవ్ గుప్తా బ్రైడల్ కాంటూర్ కలెక్షన్ లాంచ్ ఈవెంట్‌లో మలైకా అరోరా గుబులు రేపే రూపంతో కవ్వించింది. ఏజ్ లెస్ బ్యూటీకి 50 వయసు అంటే నమ్మశక్యం కాదు. వైట్ హాఫ్ షోల్డర్ కటౌట్ గౌన్ లో మలైకా దివ్యమైన రూపం యువహృదయాలను కదిలించింది. ముఖ్యంగా మలైకా టోన్డ్ దేహశిరులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేదిక ఏదైనా కచ్చితంగా మలైకా ఆ వేదికకు కేంద్రక ఆకర్షణగా మారుతోంది. ఇప్పుడు కూడా తన దివ్యమైన రూపంతో మతులు చెడగొట్టింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది.

కెరీర్ మ్యాటర్ కి వస్తే..మలైకా అరోరా ఇటీవల బుల్లితెరపై రియాలిటీ షోల జడ్జిగా కొనసాగుతోంది. ముఖ్యంగా డ్యాన్స్ రియాలిటీ షోల జడ్జిగా బాగానే ఆర్జిస్తోంది. మరోవైపు ముంబైలో ఫ్యాషన్ ఈవెంట్లలోను మలైకా షో స్టాపర్ గా నిలుస్తోంది. సెలబ్రిటీ ఈవెంట్లు, ఫంక్షన్లలో మలైకా స్టన్నర్ గా నిలుస్తోంది.






అను ఇమ్మాన్యుయేల్ ఒక ప్రత్యేకమైన శైలిని తీసుకువస్తుంది

# వార్ 2 సినిమాలో ఈ మూడే హైలైట్..

బాలీవుడ్ స్పై యాక్షన్ ఫిలిమ్ వార్ 2 నాలుగు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన ఈ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్- హృతిక్ రోషన్ కీలక పాత్రలు పోషించారు. గతనెల ట్రైలర్ విడుదలవ్వగా.. మేకర్స్ ప్రమోషన్స్ కోసం ఏకంగా హీరోలనే రంగంలోకి దింపారు. ట్విట్టర్ వేదికగా ట్వీట్లతోనే తారక్- హృతిక్ సినిమా ప్రమోట్ చేశారు.

అయితే సినిమాలో భారీ యాక్షన్ సన్నివేశాలు ఉన్నట్లు టీజర్, ట్రైలర్ చూస్తేనే అర్థమవుతోంది. అలాగే హీరోలు ఎన్టీఆర్- హృతిక్ మధ్య యాక్షన్ ఎపిసోడ్స్ మాత్రం ఆడియెన్స్ కు హై ఫీలింగ్ ఇస్తాయని అంటున్నారు. ఈ ఇద్దరు తలపడినప్పుడు థియేటర్లు బద్దలైపోవడం ఖాయమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో సినిమాపై హైప్ క్రియేట్ చేసే వార్త ఒకటి బయటకు వచ్చింది. ఇందులో మోస్ట్ హైలెటెడ్ సీన్స్ , ఎపిసోడ్స్ ఇవే అంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. మరి అవేంటంటే.. ఇందులో మూడు మెయిన్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉంటాయట. బహుషా ఈ మూడు కూడా తారక్- హృతిక్ తలపడినవే అంటున్నారు. ఈ మూడు ఎపిసోడ్స్ సినిమాను మరో లెవెల్ కు తీసుకెళ్తాయని అంటున్నారు.

అలాగే 1 సాంగ్ ప్రేక్షకులతో థియేటర్ హాలులో స్టెప్పులేయిస్తుందట. అది రీసెంట్ గా రిలీజైన సలామ్ అనాలి పాటనే. మేకర్స్ తాజాగా రిలీజ్ చేసిన ఈ ప్రోమోలో తారక్ డ్యాన్స్ అదిరిపోయింది. ఆ గ్రేస్, స్టెప్పులు కేక అంతే. ఈ ఫుల్ పాట థియేటర్లలోనే రిలీజ్ చేస్తామని మేకర్స్ చెటప్పడం మరో హైప్. ఇక చివరగా సినిమా క్లైమాక్స్. ఇధి వేరే లెవెల్ లో ఉంటుందని బీ టౌన్ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. ఇలా ఈ మూడు అంశాలు సినిమాను ఇంకో స్థాయిలో నిలబెడతాయని అంటున్నారు.



కాగా, ఇందులో బ్యూటీ కియారా అద్వాణీ హీరోయిన్ గా నటించింది. యశ్ రాజ్ ఫిల్మ్ బ్యానర్ పై భారీ బడ్జెట్ తో ఈ సినిమా రూపొందింది. తాజాగా అడ్వాన్స్ బుకింగ్స్ కూడా ప్రారంభమ య్యాయి. ఇక ఓపెనింగ్ రోజు మౌత్ టాక్ పాజిటివ్ గా ఉంటే వార్ 2 లాంగ్ రన్ లో ఈజీగా రూ.500 కోట్లు దాటేస్తుంది.